# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ గురువారం, 28 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 113 పేజీలు 10 వెల : 6/-


# అదానీని అరెస్టు చేయాలి



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ :** అమెరికాలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత వ్యాపారవేత్త గౌతమ్ అదానీని అరెస్టు చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం డిమాండు చేశారు. అదానీని కేంద్రం కాపాడుతోందని ఆయన ఆరోపించారు. పార్లమెంట్ వెలుపల ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిన్న చిన్న కేసులలోనే వేలాదిమంది పౌరులు దేశంలో అరెస్టు అవుతుంటే అదానీ ఎందుకు జైలుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. అవినీతి కేసులో అమెరికా అధికారులు కోర్టులో దాఖలు చేసిన అభియోగాలలో అమెరికా ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్(ఎఫ్‌సిపిఎ)ఉల్లంఘనలకు పాల్పడినట్లు గౌతమ్ అదానీ, ఆయన సోదరుని కుమారుడు సాగర్ అదానీలపై అభియోగాలు లేవని అదానీ గ్రూపు ప్రకటించిన కొన్ని గంటలకే రాహుల్ నుంచి ఈ డిమాండు రావడం గమనార్హం. గౌతమ్ అదానీ, సాగర్ అదానీలపై సెక్యూరిటీల మోసం జరిగినట్లు మాత్రమే అభియోగాలు దాఖలయ్యాయని, వాటికి శిక్షగా జరిమానాలు ఉంటాయని అదానీ గ్రూపు తెలిపిన విషయాన్ని రాహుల్ వద్ద విలేకరులు ప్రస్తావించగా తమపై నమోదైన ఆరోపణలను అదానీలు ఒప్పుకుంటారని మీరు భావిస్తున్నారా..మీరు ఏ లోకంలో ఉన్నారు అంటూ రాహుల్ ఎదురు ప్రశ్నించారు. కచ్చితంగా వారు ఆరోపణలను ఖండిస్తారని ఆయన వ్యాఖ్యానించారు. గౌతమ్ అదానీని అరెస్టు చేయడమే ఇప్పుడు జరగాల్సిన కర్తవ్యమని ఆయన అన్నారు. తేలికపాటి ఆరోపణలకే ఇక్కడ వేలాదిమంది అరెస్టు అవుతున్నారని, ఆ బడా వ్యక్తులపై (అదానీలు) వేలాది కోట్ల రూపాయల అవినీతికి సంబంధించి అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయని రాహుల్ చెప్పారు. ఆయన జైలులో ఉండాలి..ఆయనను ప్రభుత్వం కాపాడుతోంది అంటూ రాహుల్ ఆరోపించారు.

మిగతా 8లో..

# ఇథనాల్ ఆగింది



**పరిశ్రమను నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశం**

**ప్రభుత్వానికి, సిఎంకు**

**నివేదిక ఇచ్చిన కలెక్టర్ గత ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల**

**పునఃసమీక్షకు**

**సర్కార్ నిర్ణయం ఆందోళన విరమించిన గ్రామస్థులు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ఇథనాల్ పరిశ్రమ పనులు నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించిం ది. ఇథనాల్ పరిశ్రమ అనుమతులు, షరతులు, స్థానికుల ఆందోళనపై నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రభుత్వానికి, సిఎం రేవంత్‌కు ని వేదిక ఇచ్చారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అనుమతులను పునః సమీక్షించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని స్థానికంగా ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అవసరమైతే పరిశ్రమ అనుమతులను రద్దు చే యాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా సమాచా రం. తాజాగా ప్రభుత్వ సూచనల మేరకు ఇథనా ల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దిలావర్‌పూర్ మండల కేం ద్రంలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రెండవ రోజు రాస్తారోకో నిర్వహించారు. ఉదయం నుం డి దిలావర్‌పూర్,గుండంపెల్లి గ్రామంలోకి అధిక సంఖ్యలో పోలీసులు చేరుకొని రైతులను, ప్రజలను అరెస్టులు చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. దీంతో ఆగ్రహించిన గ్రామ ప్రజలు పోలీసులకు ఎదురు తిరిగి గ్రామం నుండి వెళ్లాలని ఎదురు తిరిగారు. ఈ సందర్భంగా గుర్తు తెలియని ఆకతాయిలు రాళ్లు రవ్వడంతో పోలీసులు అక్కడ నుండి దూరంగా వెళ్లిపోయారు. పలువురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేయడం పట్ల ఆగ్రహించిన రెండు గ్రామాల ప్రజలు దిలావర్‌పూర్ బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ.. ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు చేసే వరకు రోడ్డుపైనే కూర్చుంటామని పురుగుల మందు డబ్బులతో రాస్తారోకోలో పాల్గొన్నారు. ఫ్యాక్టరీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రెండు రోజులుగా జాతీయ రహదారిపై రాస్తారోకోలు చేసినా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. పచ్చని పంట పొలాల్లో ఫ్యాక్టరీని నిర్మించడం వలన రైతులు అనేక విధాలుగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఫ్యాక్టరీ రద్దు చేయాలని, లేనిపక్షంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని, ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఫ్యాక్టరీ రద్దు చేయాలని నాలుగు గ్రామాల నుండి అధిక సంఖ్యలో రైతులు, మహిళలు రాస్తారోకోలో పాల్గొని ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాస్తారోకో చేస్తున్న రైతులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చర్చలకు రావాలని పిలవడంతో కలెక్టర్

మిగతా 8లో..

## త్వరలో వికలాంగులకు

# రూ.6వేల పెన్షన్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో వికలాంగులకు ప్రకటించిన రూ.6 వేల పింఛన్‌ను వీలైనంత త్వరగా అందిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి అనసూయ సీ తక్క అన్నారు. అలాగే త్వరలోనే వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలను సైతం భర్తీ చేస్తామని ప్రకటించారు. వికలాంగుల సమస్య లు పరిష్కరించాడినికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. గచ్చిబౌలి స్టేడియంలో వికలాంగుల క్రీడోత్సావాలను మంత్రి సీతక్క చేతుల మీదుగా బుధవారం ఘనంగా ప్రారంభించా రు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎంఎల్సీ పట్నం మ హేందర్ రెడ్డి, సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డీ, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య ముత్తినేని, ఉమెన్ కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి, కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శైలజ పాల్గొన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని వికలాంగులకు పండుగ రోజు మాదిరిగా ఘనంగా జరుపుకుందామని అన్నారు. ఏదో ఒక రకమైన వైకల్యం ఉన్నప్పటికీ ఆత్మ స్థైర్యంతో, బలమైన సంకల్పంతో వికలాంగుల క్రీడల్లో ప్రపంచ స్థాయిలో పథకాలు సాధించడం నిజంగా చారిత్రిక అంశమని కొనియాడారు. వరంగల్ బిడ్డ జీవన్ జీ దీప్తి పారా ఒలింపిక్ క్రీడలలో కాంస్య పథకం సాధించి దేశం గర్వించేలా చేసిందని మంత్రి అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఆమెకు కోటి రూపాయలు నగదు, 500 గజాల స్థలం ఇచ్చామని, గ్రూపు 2 ఉద్యోగం కూడా త్వరలోనే ఇస్తామని మంత్రి సీతక్క చెప్పారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పరంగా వికలాంగులు సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. శాట్స్ చైర్మన్ శివసేన రెడ్డీ మాట్లాడుతూ రాబోయే క్రీడా విధానంలో వికలాంగులకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇస్తామని , శాట్స్ ఎల్లప్పుడూ వికలాంగ క్రీడాకారులను ప్రోత్సాహించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ వికలాంగ క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అధునాతనమైన పరికరాల కోసం రూ.3 లక్షలు కేటాయించేలా, అన్ని రకాల సహాయ ఉపకరణాలులో 5 శాతం రిజర్వేషన్‌ను కల్పించడానికి మేనేజ్ మెంట్ కమిటీలో తీర్మానం చేశామని అన్నారు.

# అభివృద్ధి అజెండాతో ప్రజల వద్దకు వెళ్లండి

- **బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు చీకటి రోజులు**
- **బీజేపీయే ప్రత్యామ్నాయం.. అధికారంలోకి రావాలి**
- **మహారాష్ట్రలో విజయాన్ని స్ఫూర్తిగా తీసుకోండి**
- **రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ కాలంలో ఎక్కువ ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలన పట్ల రాష్ట్ర ప్రజలు విరక్తి చెందారని, అదే సమయంలో గత బీఆర్ఎస్ పాలనలోని చీకటి రోజులను వారు మరచిపోలేదని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో బీజేపీ మాత్రమే ప్రజలకు ప్రత్యామ్నాయంగా కనిపిస్తోందని, వారి నమ్మకానికి అనుగుణంగా పనిచేయాలని తెలంగాణకు చెందిన ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు సూచించారు. బుధవారం పార్లమెంటులో వారు తనను కలిసిన సందర్భంగా మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, వివిధ అంశాలపై వారితో చర్చించారు. పార్టీ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా బీజేపీని అడ్డుకోలిగే శక్తి ఏ పార్టీకి లేదని, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ బీజేపీకి ఏ కోశానా గట్టి పోటీ ఇచ్చే పరిస్థితులు లేవని ప్రధాని అన్నారు. తెలంగాణలో కాంగ్రెసను ఎదుర్కోవడం పెద్ద కష్టమేం కాదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాల్సిందని, కానీ.. కొన్ని కారణాల వల్ల రాలేకపోయామని తెలిపారు. ప్రస్తుతం పార్టీకి సానుకూల వాతావరణం ఉందన్నారు. మహారాష్ట్రలో బీజేపీ సాధించిన ఘనవిజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలని, తెలంగాణలో కూడా అఖండ విజయం సాధించేందుకు ఇప్పటినుంచే కృషి చేయాలని సూచించారు. కలిసికట్టుగా, ప్రణాళిక బద్ధంగా పనిచేస్తే ఏదైనా సాధ్యమేనని అన్నారు. ఏక్ హైతో సేఫ్ హై అన్న నినాదం మహారాష్ట్రలో పార్టీని విజయపథంలో నడిపించిందన్నారు. తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రధానమంత్రి ఆరా తీశారు.

మిగతా 8లో..

# మతం మారితే రిజర్వేషన్లు వర్తించవు



**న్యూఢిల్లీ :** సిసలైన మత విశ్వాసం లేకుం డా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలకోసం మతం మారడం 'రాజ్యాంగంపై వం చనే' అవుతుందని సుప్రీం కోర్టు ఒక కీలక తీ ర్పులో స్పష్టం చేసింది. సి సెల్వరాణి అనే మహిళ దాఖలు చేసిన కేసులో న్యాయమూర్తులు పంకజ్ మిత్తల్, ఆర్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ తీ ర్పు వెలువరించింది. క్రైస్తవ మతం స్వీకరించినా ఆ తరువాత ఉద్యోగ ప్రయోజనా లు సాధించేందుకు హిందువునని చెప్పుకు న్న ఒక మహిళకు షెడ్యూల్డ్ కులం (ఎస్‌సి) సర్టిఫికేట్ జారీని తిరస్కరిస్తూ మద్రాసు హై కోర్టు జనవరి 24న తీసుకున్న నిర్ణయాన్ని బెంచ్ ధ్రువీకరించింది. ఒక మతం సిద్ధాంతాలు, సూక్తులు, ఆధ్యాత్మిక భావనలకు ని జంగా స్ఫూర్తి పొందినప్పుడే ఎవరైనా ఆ మతానికి మారతారని బెంచ్ తరపున 21 పేజీల తీర్పు రాసిన జస్టిస్ మహాదేవన్ స్ప ష్టం చేశారు. 'అయితే, వేరే మతంలో వాస్తవంగా విశ్వాసం లేకుండా రిజర్వేషన్ ప్ర యోజనాలు పొందడమే మతం మార్పు ధ్యే యమైతే ఆ మతం మార్పును అనుమతించజాలం, అటువంటి స్వార్థ దృష్టితో ప్రజల కు రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పించడం రిజర్వేషన్ విధానం సామాజిక నీతికి విరుద్ధం అవుతుంది' అని ఆయన పేర్కొన్నారు. వాది క్రైస్తవాన్ని పాటిస్తున్నదని, క్రమం తప్పకుండా చర్చికి హాజరవుతూ ఆ మతాన్ని ఆచరిస్తున్నదని బెంచ్ ముందు సమర్పించిన సాక్షాధారాలు స్పష్టం చేస్తున్నాయి. అలా చేస్తున్నప్పటికీ ఆమె హిందువునని చెప్పుకుంటూ ఉద్యోగ ప్రయోజనం కోసం ఎస్‌సి కులం సర్టిఫికేట్ కోరుతున్నది' అని బెంచ్ పేర్కొన్నది. 'ఆమె చేసిన అటువంటి ద్వంద్వ ప్రకటనలు చెల్లవు, ఆమె క్రైస్తవం స్వీకరించిన తరువాత కూడా హిందువుగా తన గుర్తింపును కొనసాగించజాలదు' అని బెంచ్ స్పష్టం చేసింది. మత విశ్వాసం మేరకు క్రైస్తవురాలు అయిన మహిళ ఉద్యోగంలో రిజర్వేషన్ ప్రయోజనార్థం హిందుత్వం స్వీకరించినట్లు చెప్పుకుని షెడ్యూల్డ్ కులం హెూదా పొందడం 'రిజర్వేషన్ అసలు ధ్యేయానికే విరుద్ధం, రాజ్యాంగాన్ని వంచించడమే అవుతుంది' అని సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. మారిన మతంలో నిజంగా విశ్వాసం లేకుండా రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడానికే మతం మారడం కోటా విధానం మౌలిక సామాజిక ధ్యేయాలను దెబ్బ తీస్తాయని, ఆమె చర్యలు అట్టడుగు వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 28-11-2024



## పశువులగర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త-మాక్లూర్

మాక్లూర్ మండలం గుంజిలీ గ్రామంలో,జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించినట్లు మండల పశువైద్యాధికారులు డాక్టర్ కిరణ్ దేశ్పాండే, మరియు డాక్టర్ ఉమామ సాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎదకురాని 22 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స,మరియు 5 గేదెలకు కృత్రిమ గర్భధారణ, 24 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగిందన్నారు,15 పశువులకు సాధారణ చికిత్సలు చేశామన్నారు, ఈ కార్యక్రమానికి జిల్లా పశుభనాభివృద్ధి సంస్థ ఈఒ డాక్టర్ మజీద్ వచ్చి, పశువులకు చికిత్స చేసి, పాడి పశువుల పెంపకం దారులను ఉద్దేశించి వారికి తగిన పాడి పోషణలో తగిన మెలుకువలను తెలిపినారు. మరియు పశువుల వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల నుండి వచ్చిన డాక్టర్ స్పందన గారు వచ్చి సాంపిల్స్ పరీక్ష కోసం తీసుకెళ్లారన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది టీ వినీత వియఒ, ఆర్ కళ్యాణి జె విఒ,పాష వి ఎ,సూపర్వైజర్ పి శ్రీకర్, ఆఫీస్ సబార్డినేట్స్ శ్యామల, పుష్ప, గంగాధర్, మహేశ్వరి, గోపాలమిత్రులు సుధీర్ ,బేగ్ మరియు పాడి పశువుల పెంపకం దారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాలికల గురుకులంలో బాల్య వివాహాల నివారణపై అవగాహనా సదస్సు









టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రం శివారులోని తెలంగాణారాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో బాల్య వివాహాల నివారణపై అవగాహనా సదస్సును నిర్వహించారు.ఈమేరకు కార్యక్రమానికి విచ్చేసిన ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయరాణి, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ సాయికిరణ్, ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణా రెడ్డి, తహసీల్దార్ దన్వాల్ లు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం బాలికా విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.బాలికలు ఉన్నత స్థాయికి ఎదగడానికి విద్య దోహద పడుతోందన్నారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు.సామాజిక మాధ్యమాలకు,దుర అలవాట్లకు యువత దూరంగా ఉండాలని, సైబర్ నేరాలు,పోక్సోయాక్ట్, సెల్ఫోన్ల దుర్వినియోగం గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు..ఎంతో శ్రమకోర్చి తలిదండ్రులు చదివిస్తున్నారని ఉన్నతంగా చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. వసతి గృహాలలో చదువుకుంటున్న పిల్లలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలన్నారు.బాలికల హక్కులను కాపాడ వలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా పోలీస్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిన తరువాత బాల్య వివాహాలను అరి కడుతున్నామన్నారు. ప్రతీ విద్యార్థి కనీసం డిగ్రీ వరకు చదువు కోవాలని బాలికా విద్య సమాజ అభివృద్ధికి దోహద పడుతుందన్నారు.ఆడ పిల్లలను చదివించాలని సూచించారు. చదువే వెలుగని ఆడపిల్లల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. 21సంత్సరాలు నిండిన తరువాతే వివాహం చేసుకోవాన్నారు. తలిదండ్రులు బలవంతంగా బాల్య వివాహాలు చేస్తే వ్యతిరేకించాలని సూచించారు. బాల్య వివాహాలు చేస్తే 1094కు,మహిళా పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. 20ఏళ్లు కష్ట పడి చదివితే 60 ఏళ్లు సుఖ పడతారని పేర్కొన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైనదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు.లక్ష్యం సాధించాకే వివాహం చేసుకోవాలని సూచించారు.బాల్య వివాహాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అలాగే బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగాశంకర్, అంగన్వాడీ టీచర్లు, స్కూల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి





అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థులకు అందించే భోజనం కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా నిర్దేశిత మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని, అంగన్వాడి సెంటర్ ను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. స్టోర్ రూమ్ లో నిల్వ చేసిన పదార్థాలను పరిశీలించారు. భోజనం తయారీ కోసం నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగించాలని, కాలం చెల్లిన, నాసిరకం పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదని హితవు పలికారు. వంటలు తయారు చేసే సమయంలో శుభ్రత పాటించాలని, ప్రతీ వంటకంపై మూతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. భోజనం వండేందుకు వినియోగిస్తున్న ప్రతి ఆహార పదార్థాన్నీ అనునిత్యం విధిగా పరిశీలించాలని అన్నారు. స్థానికంగా ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## బాల్య వివాహాలను నిరోధించాలి





సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజంలో బాల్యవివాహాలను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ పద్మావతి సూచించారు. సాధన సంస్థ ఆధ్వర్యంలో వినాయక్ నగర్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో సాధన సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహ విముక్త్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బాల్య వివాహాల వలన అమ్మాయిల ఆరోగ్యం క్షీణిస్తుందని, మానసికంగా కుంగిపోతారని, నిరక్షరాస్యత పెరుగుతుందని, శిశుమరణాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మ కుమారి, జిల్లా శిశు సంరక్షణ అధికారి చైతన్య కులకర్ణి, సాధన సంస్థ కోఆర్డినేటర్ దగ్గుల మధుసూదన్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

## ప్రధాని మోదీని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత ప్రధాని నరేంద్ర మోడీని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి, కిషన్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రతినిధుల బృందం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రధానమంత్రి నరేంద్రమోదీని శాలువాతో సత్కరించించారు. సమావేశంలో కీలకంగా రాష్ట్రంలో ప్రజా సమస్యలు, తెలంగాణలో పార్టీ భవిష్యత్తు రాబోయే స్థానిక ఎన్నికల గురించి చర్చించారు. భవిష్యత్ కార్యాచరణ పై ఎమ్మెల్యేలకు, ఎంపీలకు దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. తెలంగాణకు చెందిన 18 మంది బిజెపి ప్రతినిధులు ప్రధానమంత్రితో సమావేశం కావడం రాష్ట్ర అభివృద్ధి పథాన్ని బలోపేతం చేయడం, కీలకమైన ప్రాంతీయ సమస్యలను పరిష్కరించడంపై బిజెపి చిత్తశుద్ధిని తెలియజేస్తుందని తెలిపారు.

# బాల్య వివాహాలతో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి

డి హెచ్ ఈ డబ్ల్యూ సమన్వయకర్త పి. స్వప్న

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





బాల్య వివాహాలతో చిన్నతనంలోనే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని డి హెచ్ ఈ డబ్ల్యూ మిషన్ సమన్వయకర్త పి. స్వప్న తెలిపారు. భారత ప్రభుత్వం పిలుపు మేరకు మహిళ శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బోధన్ మండలంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జూనియర్ కళాశాల) విద్యార్థిని విద్యార్థులచే బాల్య వివాహ విముక్తి భారతదేశం అనే నినాదంతో ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ, అవాగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసిపిఎస్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ ఈ డబ్ల్యూ జిల్లా మిషన్ సమన్వయ కర్త పి. స్వప్న మాట్లాడుతూ చిన్న వయస్సులోనే వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారన్నారు. చిన్న వయస్సులోనే సంబంధిత సంపర్కంతో బాటు గర్భవతులు కావడం, దీనితోబాటు హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధి రావడానికి ( సన్నని నాళంలా వ్యాపించే కురుపు) ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. ఈ బాలికలకు హెూదా, శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, వ్యక్తుల వేధింపులకు, సామాజికంగా విడిగా ఉండటం వంటి పరిస్థితులకు గురౌతారన్నారు. బాల్య వివాహాల వలన చాలా మటుకు వారి చదువు ఆగిపోవడం, లేదా అర్ధవంతమైన పనిలేకపోవడం వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుందన్నారు. బాల్య వివాహం, లింగ వివక్ష, జబ్బులు, బీదరికమనే క్లిష్టమైన విష వలయంగా నిర్లక్ష్యానికి లోనౌతారని తెలిపారు. లేత వయస్సులో వివాహాలు జరగడం వల్ల కాన్పు కష్టం కావటం వల్ల ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో ఉన్నాయని, వాటిని తగ్గించుకోవడం లక్ష్యంగా పెట్టుకోవాలని వివరించారు. ఐసిడిఎస్ ఇన్చార్జి సీడీపీఓ రాధిక మాట్లాడుతూ బాల్యవివాహాలు జరుగుతున్నట్టు మీకు సమాచారం వచ్చినట్లయితే కాల్ చేయాలని, అదేవిధంగా చదువు పట్ల శ్రద్ధ చూపించి లక్ష్యాలను సాధించేలా ప్రయత్నాలు చేయాలని, తల్లిదండ్రులకు నమ్మకం కలిగే విధంగా పిల్లలు వ్యవహరించాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఆసియా, గోపి లక్ష్మి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలచందర్, అంగన్వాడి టీచర్లు పుష్ప, శ్యామల, కళావతి, జమున, రాణి, కనిస్, అనిస్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించిన వినయ్ కుమార్ రెడ్డి






టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి టోర్నీలో పాల్గొనే జిల్లా జట్టు సన్నద్ధ శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు ఈనెల 29 నుంచి డిసెంబర్ 1 వరకు ఆర్మూర్ లో 46వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ మహిళా హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ నిర్వహించనున్నారు. ఈ పోటీలలో పాల్గొనబోయే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టుకు శిక్షణ శిబిరాన్ని ఆర్మూర్ జావిద్ భాయ్ మినీ స్టేడియంలో నిర్వహించనున్నారు. అయితే మూడు రోజులపాటు పండుగ వాతావరణం లో నిర్వహించే ఈ రాష్ట్రస్థాయి టోర్నీకి సైతం జావేద్ భాయ్ స్టేడియం వేదిక కానుంది. అయితే జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సన్నద్ధ శిక్షణ శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. ఆర్మూర్ కేంద్రంగా నిర్వహిస్తున్న ఈ రాష్ట్ర స్థాయిలో పాల్గొంటున్న జిల్లా జట్టు సభ్యులంతా ఉమ్మడి కృషితో జట్టు విజయానికి కృషి చేయాలని సూచించారు. ఎంతో వ్యయ ప్రయాసాలతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ టోర్నీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఇంత పెద్ద ఎత్తున రాష్ట్రస్థాయి టోర్నీ ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడు గంగామోహన్ చక్రు, ప్రధాన కార్యదర్శి పింజా సురేందర్, కోశాధికారి ఘట్టడి రాజేష్, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేష్, రమణ, శ్యామ్, నరేందర్, సునీత, మాధురి, సంతోష్ ఠాకూర్, చిన్నయ్య, నాగేష్, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు రాహుల్, సాయి పాల్గొన్నారు.

## ఏఆర్పీ క్యాంప్ హైస్కూల్లో గణిత ప్రయోగశాలపై శిక్షణ శిభిరం...పాల్గొన్న డీఈఓ అశోక్ కుమార్







టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ హైస్కూల్లో గణిత ప్రయోగశాలపై జిల్లాలోని గణిత ఉపా ధ్యాయులకు జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణ శిభిరం ఏర్పాటు చేశారు.ఈమేరకు కార్యక్రమానికి డీఈఓ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. గణిత ప్రయోగ శాలను పరిశీలించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ...ప్రాక్టికల్ అప్లికేషన్లు ప్రయోగాల ద్వారా గణిత శాస్త్ర భావనలను అన్వేషించడానికి విద్యార్థులకు ప్రయోగాత్మక వాతావరణాన్ని అందిస్తుందని,గణిత ప్రయోగశాల అభ్యాస అనుభవాన్ని మెరుగుపరుస్తుందని అయన పేర్కొన్నారు.జిల్లాలోఎక్కడా లేని విధంగా మొట్టమొదటి సారి గణిత ప్రయోగశాల ఏర్పాటు చేయడం అభినందనీయమని దానికి సహకరించిన దాత ఎడమకంటి కృష్ణా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గణిత ప్రయోగశాల ముఖ్యమైనదని,ఇది సైద్ధాంతిక జ్ఞానాన్ని బలోపేతం చేయడంలో విమర్శనాత్మక ఆలోచనను ప్రోత్సహించడంతో పాటు సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుందన్నారు.ల్యాబ్ విద్యార్థులు వాస్తవ-ప్రపంచ అనువర్తనాలను చూడటానికి మరియు సాంప్రదాయ తరగతి గది పద్ధతులకు మించి వారి అభ్యాస అనుభవాన్ని మెరుగుపరచడానికి అనుమతించడం ద్వారా గణిత సూత్రాలపై లోతైన అవగాహనను ప్రోత్సహిస్తుందని తెలిపారు. నూతనంగా నిర్మించిన పాఠశాల అదనపు గదులలో ఓ తరగతి గదిని ప్రత్యేకంగా రంగులతో అలంకరించడం, గణితానికి సంబంధించిన వివిధ చాట్లను వేయించడం, ప్రయోగశాలకు సంబంధించిన అన్ని ఉపకరణాలు సమకూర్చడం జరిగిందని,ఎక్కడా లేని విధంగా ల్యాబ్ ను ఏర్పాటు చేశారన్నారు.దీనిపై జిల్లాలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలల గణిత ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం కోసం అవగాహన,శిక్షణ శిభిరం ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రమేష్, గణిత ఉపాధ్యాయులు సాయిలు,సురేందర్, ఎంఈఓ సాయిలు, రిటైర్డ్ ఎంఈఓ రామారావు, శిక్షణ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

TIMES OF VARTHA (28-11-2024)MADK_times of varha main (13-2).qxd 11/28/2024 6:39 AM Page 3



# ఖాళీగా ఉన్నసీట్ల భర్తీకి బీడీ విద్యార్థులకు అవకాశం కల్పించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ యూనివర్సిటీలో ఖాళీ ఉన్న సీట్ల భర్తీకై బీడీ విద్యార్థులకు హాస్టల్ వసతి సదుపాయం కల్పించాలని పిడిఎస్‌యు, టిఎన్ఎస్ఎఫ్, టీజీవీపీ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అడ్మిన్ ముందు, బీసీ చాంబర్ ముందు ధర్నా నిర్వహించి నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు డాక్టర్ పుప్పాల రవి, డాక్టర్ కర్క గణేష్ పేద మధ్యతరగతి విద్యార్థులు తమ ఉన్నత విద్యను అభ్యసించడానికి 2006లో తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటు అయిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విద్యార్థులకు అన్యాయం జరగకుండా యూనివర్సిటీ విద్యార్థులు తమ ఉన్నత చదువులు చదవాలని తెలిపితే ఉన్నత విద్యా మండలి అన్ని యూనివర్సిటీ సంబంధించిన వైస్ ఛాన్సర్లు మాత్రం ఖాళీ ఉన్న సీట్లు భర్తీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. అదేవిధంగా యూనివర్సిటీలో ర్యాంకు సంపాదించి ఉన్నత చదువుల కొరకై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లాల నుంచి విద్యార్థులు రావడం వచ్చిన వారికి వసతి గృహాన్ని ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని యూనివర్సిటీలలో ఖాళీ ఉన్న సీట్లను భర్తీ చేయాల్సిందిగా సీటు వచ్చిన ప్రతి విద్యార్థికి హాస్టల్ సదుపాయం కల్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. కానీ తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ యాదగిరిరావు స్పందిస్తూ ఉన్నత విద్య మండలి నుండే కాళీ ఉన్న సీట్ల నింపదని మాకు లెటర్ వచ్చిందని తెలపడం బాధాకరమన్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లా అధికార పార్టీ నాయకులు ఉన్నత విద్య మండలి స్పందించి కాళీ ఉన్న సీట్లను భర్తీ చేయాల్సిందిగా విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కుక్కల దాడిలో గేదే దూడకు తీవ్ర గాయాలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో శునకాలు రెచ్చిపోతున్నాయి.తాజాగా బుధవారం ఉదయం బ్రాహ్మణ్ పల్లి గ్రామంలో గేదే దూడపై కుక్కలు దాడిచేయడంతో గేదే దూడకు తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం ఏఅర్పిక్యాంప్ గ్రామంలో,దుబ్బాతండా గ్రామంలో వీధి కుక్కల దాడిలో పలువురికి తీవ్ర గాయాలు కాగా,ఆవులపై సైతం దాడికి పాల్పడిన ఘటన చోటు చేసుకోగా,బుధవారం బ్రాహ్మణ్ పల్లిలో గేదె దూడపై దాడికి పాల్పడడంతో జనాలు ఆందోళన చెందుతున్నారు.కుక్కల దాడులు రోజురోజుకు తీవ్రమవుతున్నాయని కుక్కల బెడద నుంచి జనాలను పశువులను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నవీపేట్ శివారులో గుర్తుతెలియని శవం లభ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి /నవీపేట్



నవీపేట్ మండల కేంద్రం శివారులో ఓగుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైంది.నవీపేట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామశివారులో ఓవ్యక్తి శవం పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు శవాన్ని పరిశీలించి గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి శవాన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.మృతుడు 45 నుండి 50సంవత్సరాల మధ్య వయస్సు ఉంటుందని సదరు వ్యక్తిని గుర్తిస్తే నవీపేట్ పోలీసులకు తెలపాలని ఎస్సై వినయ్ తెలిపారు.

# వేసెక్టమి పక్షోత్సవాలను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం పెంచేందుకు వేసెక్టమి పక్షోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య విద్యా బోధకులు వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వేసక్టమి పక్షోత్సవాల్లో భాగంగా డివిజన్ స్థాయి అవగాహన సదస్సును బోధన్ జిల్లా ఆసుపత్రిలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్య విద్య బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం పెంచేందుకు వేసెక్టమి పక్షోత్సవాలను నవంబర్ 21వ తేదీ నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ పక్షోత్సవాలలో నవంబర్ 21 నుండి 27వ తేదీ వరకు మొబిలైజేషన్ కార్యక్రమాలను, నవంబర్ 28 నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు పురుషులకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స, వేసెక్టమి శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం పక్షోత్సవాల్లో భాగంగా కుటుంబ నియంత్రణపై భార్యాభర్తలు మాట్లాడుకోవడం అనే అంశం పై మాట్లాడటం జరిగిందన్నారు.ఈ వేసెక్టమి పక్షోత్సవాల్లో భాగంగా ప్రతి ఆశ కార్యకర్త, ఏఎన్ఎం లు అర్హులైన దంపతుల జాబితాను తయారు చేసి వారికి సరిపోయే తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతిలో వేసక్టమి ఆపరేషన్ చేయించుకునేలా అవగాహన కలిగించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య, ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో అర్హులైన దంపతులకు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ముఖ్యంగా ఓరల్ పిల్స్, నిరోద్, అంతరా ఇంజక్షన్, ఛాయా, ఐయుసిడి, పి పి ఐ యు సి డి, ఎమర్జెన్స్ పిల్స్, మొదలైనవి అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సర్వీస్ డెలివరీలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వేసెక్టమి శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 04 న బోధన్ లో నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ వో లు జల్ల రవి, కరిపి రవీందర్, బోధన్ డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పర్యవేక్షణ అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని అలవర్చుకోవాలి

**అడిషనల్ కలెక్టర్ అంకిత్**

**భారత రాజ్యాంగం చాలా గొప్పది**

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ పద్మావతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






యువత రాజ్యాంగ స్ఫూర్తిని అలవర్చుకోవాలని అడిషనల్ కలెక్టర్ అంకిత్ అన్నారు. నిజామాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిజామాబాద్ ఫీల్డ్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవంలో అడిషనల్ కలెక్టర్ అంకిత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ పద్మావతితో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... మన రాజ్యాంగం ప్రతీ పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలు రూపొందించిందన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోని అనేక దేశాల్లో పర్యటించి రూపొందించిన రాజ్యాంగంలో కులమతాలకు అతీతంగా ప్రజలకు సమాన హక్కులను కల్పించారన్నారు. రాజ్యాంగం ప్రకారం దేశంలోని ప్రతి పౌరుడికి కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత, లింగ భేదాలు లేకుండా సమాన హక్కులు కల్పించబడ్డాయన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందడంతో పాటు తమ విధులను, బాధ్యతలను తెలుసుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. మనందరం సంతోషంగా జీవిస్తున్నామంటే అది రాజ్యాంగ చలవే అన్నారు. భారత రాజ్యాంగం చాలా గొప్పది: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ పద్మావతి ప్రపంచంలో కెల్లా భారత రాజ్యాంగం చాలా గొప్పదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి అన్నారు. అంబేద్కర్ నేతృత్వంలో ఆరుగురు సభ్యులు ఎంతో శ్రమించి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులలో అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం వాటిల్లితే పౌరులు కోర్టుల ద్వారా న్యాయం పొందవచ్చన్నారు. అందరూ స్వేచ్ఛగా జీవించగలుతున్నారంటే అది రాజ్యాంగం కల్పించిన వరమన్నారు. ఇందులో భాగంగా జాతీయ దినోత్సవం వేడుకలలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, పాటల పోటీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథిలు చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అంతకు ముందు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఒగ్గు కథ కళాకారులు రాజ్యాంగ గురించి బగ్గుకథ రూపంలో వివరిచిండంతో చూపరులను ఏంతో ఆకట్టుకుంది. అంతకుముందు రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి కంటేశ్వర్ వరకు, అక్కడి నుంచి పాలిటెక్నిక్ కాలేజ్ వరకు సిబిసి, మేరా యువభారత్, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీబీసీ ఎఫ్‌పిఓ బి. ధర్మా నాయక్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి. నరేష్, తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రవీంద్రా రెడ్డి, ఎన్వైకె కోఆర్డినేటర్ బీ. శైలీ, ఆకాశవాణి ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, శరత్, గణితశాస్త్ర అధ్యాపకుడు బి. రామచంద్ర, ఇంగ్లిష్ లెక్చరర్ రవి, ఏపీఏ రషిద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జట్టు విజయానికి ఉమ్మడి కృషి చేయాలి





**పేట జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జట్టును విజయం దిశగా నడిపించేందుకు జట్టు సభ్యులంతా ఉమ్మడి కృషి చేయాలని నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి సూచించారు. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు ఈనెల 29 నుంచి డిసెంబర్ 1 వరకు ఆర్మూర్ లో జరగబోయే 46వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ జూనియర్ మహిళా హ్యాండ్ బాల్ క్రీడా పోటీలలో పాల్గొనబోయే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టుకు శిక్షణ శిబిరం ఆర్మూర్ లోని జాయిద్ భాయ్ మినీ స్టేడియంలో కొనసాగుతుంది. ఈ శిక్షణ శిబిరాన్ని ఉదయం ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ రాజశేఖర్, హవార్డ్ పార్క్ హై స్కూల్ డైరెక్టర్ బర్కుంట బాబురావు శిక్షణ శిబిరానికి విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. అదేవిధంగా సాయంత్రం ఈ క్యాంప్ కు ముఖ్యఅతిథిగా నిజామాబాద్ జిల్లా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు తుమ్మల విద్యాసాగర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జట్టు సభ్యులంతా సమన్వయంతో జట్టు విజయానికిఒక ప్రణాళికను ఏర్పరచుకొని ఆ దిశగా కృషి చేయాలన్నారు. దీనికోసం ముందుగా తమకు శిక్షణ ఇస్తున్న శిక్షకుల సలహా సూచనలను తూచా తప్పక పాటించాలని సూచించారు. నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడు గంగామోహన్ చక్రు, ప్రధాన కార్యదర్శి పింజా సురేందర్, కోశాధికారి ఘట్టడి రాజేష్, నిజాంబాద్ జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు సునీత, నాగేష్, శ్యామ్, మాధురి, సంతోష్ ఠాకూర్, చిన్నయ్య, నాగేష్, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు రాహుల్, సాయి పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బాల్య వివహాలపై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సమన్వయ కర్త పి స్వప్న అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద విద్యార్థులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు.విద్యార్థులకు అవగాహన లోపం వలన అనేక సమస్యలు తలేత్తె అవకాశం ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు పరిశుభ్రత,పౌష్టి కాహారం పై కుడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. చిన్న వయసులోనే వివాహాలు జరగడం వల్ల ఆడపిల్లలు అనారోగ్య బారిన పడతారన్నారు.బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఇంచార్జ్ సిడిపిఓ రాధిక, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా, గోపి లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్, అంగన్వాడీ టీచర్లు ,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్ళటంలో ఉద్యోగులదే కీలక పాత్ర

**టీజీవో ఉమ్మడి జిల్లాలకు కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి**

**దేశ్ రత్న అవార్డు గ్రహీత కిషన్ కు ఘన సన్మానం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ కావాలంటే ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకం అని, ఉద్యోగులు ప్రభుత్వానికి ప్రజలకి వారదులుగా పాత్ర పోషిస్తారని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ఉద్యోగ సంఘాల పాత్ర కీలకం అని నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల టీజీవో కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ లో సర్వసభ్య సమావేశం నిజామాబాద్ మెడికల్ కాలేజ్ ప్రాంగణంలో జరిగింది ఇందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న డిఎ పిఆర్సి పరిష్కరించాలని చర్చించడం జరిగింది ప్రభుత్వం ప్రజలకి చేరువ కావాలంటే ఉద్యోగులుగా వారదులుగా ఉంటారని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల టాటా గ్రూప్ ఆధ్వర్యంలో దేశ సేవలో భాగమయ్యి ప్రజలకు సేవ చేసిన వారికి అవార్డు ప్రధాన కార్యక్రమం జరిగింది. దేశరత్న అవార్డు పొందిన టీజీవో అధ్యక్షులు అలుక కిషన్ ను సభ్యులందరూ గౌరప్రధంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ అమృత్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ జలగం తిరుపతిరావు, దేవి సింగ్, నాగమోహన్, సంఘ సభ్యులు హనుమంత్ రెడ్డి, ప్రవీణ్, లావణ్య, సాయిలు, సాయి కృష్ణ, గోపికృష్ణ, నాగరాజు, పావని, చందర్, స్వామి, జగదీష్ పాల్గొన్నారు.

TIMES OF VARTHA (28-11-2024)MADK_times of varha main (13-2).qxd 11/28/2024 6:39 AM Page 4



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
28-11-2024



# ప్రజాపాలన విజయోత్స, రైతు సభలను జయప్రదం చేయండి

.టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని




ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈనెల 30న మహబూబ్నగర్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ కిసాన్ కాంగ్రెస్ చేనులను మరియు రైతులను కోరారు. చింతకానిమండలం బస్వాపురం గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబ్నగర్ లో జరిగే బహిరంగ సభకు ఖమ్మం జిల్లా నుండి రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని రైతు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల్ని సమకూర్చడమే ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తున్నదని, ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని, అదేవిధంగా రైతు భరోసా కూడా త్వరలోనే ఇస్తామని వ్యవసాయ యాంత్రికరణకు మరియు రైతు వ్యవసాయ సంక్షేమ అభివృద్ధి కోసం భారతదేశంలో మన రాష్ట్రంలోనే తొలిసారిగా రైతు వ్యవసాయ సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, సన్న రకం వడ్లకు కింటాకు 500 రూపాయలు చొప్పున బోనస్ ఇస్తున్నామని ఈ చొప్పున ఎకరానికి సుమారు పదకొండు వేల దాకా రైతుకు లబ్ధి చేకూరుతుందని,ట్రాక్టర్లు ఇంకా వ్యవసాయ పనిముట్లకు కూడా రాయితీ కల్పిస్తామని రైతుని రాజు చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గత 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల భూములు అడ్డగోలుగా లాక్కొని ఈ రోజున మాయమాటలు చెబుతూ గిరిజనులను మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారని కమిషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు కట్టి లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని నీటి పాలు చేశారని రాష్ట్రంగా అప్పుల రాష్ట్రంగా మార్చారని వడ్డీకి నెలకు 6500 కోట్ల రూపాయలు కట్టాల్సి వస్తుందని టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి వల్ల 20వేల కోట్ల రూపాయల విలవగల బియ్యం డబ్బులతో మిల్లర్లు ప్రభుత్వ సొమ్ముతో వ్యాపారం చేసుకుంటున్నారని అనర్హులకు కూడా రైతు భరోసా ఇవ్వటం వల్ల వేలకోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయని అన్నారు .ఇంకా ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు ,జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, నాయకులు గ్రామ కిసాన్ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు కన్నెబోయిన పాండురంగారావు, షేక్ నానితదితరులు పాల్గొన్నారు.

## టెస్కాబ్ చైర్మెన్ మార్నేనికి జన్మదిన శుభాకాంక్షలు



తెలిపిన ఉద్యమకారులు, కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవిందర్ రావు ను వర్ధన్నపేట తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. బుధవారం టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు జన్మదినం సందర్భంగా ఐనవోలు మండల కేంద్రంలోని మార్నేని స్వగృహంలో వర్ధన్నపేట తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తుమ్మల రవిందర్, కాంగ్రెస్ నాయకులు పులి శ్రీనివాస్, ఉద్యమ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు విలాసారపు వెంకట్, షబ్బీర్, గోధుమల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి







టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం గ్రామానికి చెందిన రాసమల్ల అంజయ్య అనారోగ్యం కారణంగా నిన్న రాత్రి మరణించారు వారి మృతదేహానికి పూలమాలలు వేస నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా కార్యదర్శిలు మందుగుల బాలకృష్ణ,ఏపూరి సతీష్, నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ చేతుల మీదుగా 5,000 ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,ఈ యొక్క కార్యక్రమంలో నారాయణపురం మండలం మాజీ అధ్యక్షుడు ఎండి నహీం షరీఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్తిపెల్లి యాదయ్య, మాజీ వార్డ్ నెంబర్ ఉప్పరగొని యాదయ్య,అంద యాదయ్య యాదవ్, బద్దుల యాదగిరి యాదవ్,రేవన పెల్లి గోపాల్,భిక్షం,మారగొని శంకర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, బల్గూరి నవీన్ సాగర్,అబ్బనగోనీ వంశి యాదవ్, శీకీలామెట్ల హేమెంధర్,చెరుకుపల్లి శ్రీకాంత్, బానోతు గణేష్ నాయక్, కొండ నవీన్ గౌడ్, ఈసం శివ తదితరులు పాల్గొన్నారు

## మాలల సింహగర్జన' విజయవంతం చేయాలి

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల నాయకులు గుండమల్ల మల్లేష్

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్




డిసెంబర్ 1న హైదరాబాద్లో జరిగే మాలల సింహగర్జన బహిరంగ సభకు మాలలు లక్షలాదిగా తరలివచ్చి, విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల నాయకులు గుండమల్ల మల్లేష్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.వారు మాట్లాడుతూ రాష్ట్రం లోని 30 లక్షల మంది మాలలు డిసెంబరు 01 న హైదరాబాదు పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగే మాలల సింహగర్జన బహిరంగసభకు తరలిరావాలని అన్నారు. మాలలు చైతన్య మవ్వాలనీ, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మన హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించుకుందామని, బాబా సాహెబ్ అంబేద్కర్ వారసులుగా, రాజ్యాంగ హక్కులను కాపాడుతూనే, మాలల ఆత్మగౌరవాన్ని కాపాడుకునే ఉద్యమంలో భాగస్వామ్యం అవుదామన్నారు. రాష్ట్రంలో మాలలు లేరని ఒక అబద్ధపు ప్రచారం ఒక సామాజిక వర్గం పనిగట్టుకొని ప్రచారం చేస్తుందని అట్టి ఆరోపణకు దీటుగా డిసెంబర్ 01న జరిగే మన సింహగర్జన బహిరంగసభ ద్వారా మాలల సత్తా చాటాలని తెలిపారు. మాల,మాల అనుబంధ కులాలు మరియు ఉద్యోగస్తులు,విద్యార్థులు, కర్షకులు, కార్మికులు, మహిళలు పాల్గొని సింహ గర్జనకు మాలలు లక్షలాదిగా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త -మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రాచకొండ లక్ష్మణ్- పద్మ గార్ల కుమారుడు వివాహానికి హాజరై నూతన దంపతులు సాయి కిరణ్- సాయి పూజిత లను చౌటుప్పల్ మండలం ఎల్లగిరిలోని రిక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో హాజరై ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

# సర్వేలు గురుకులానికి దివిస్ లేబరేటరీ చేయూత

దివిస్ లేబరేటరీ జనరల్ మేనేజర్ సుధాకర్ ను సన్మానిస్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

దివిస్ లేబరేటరీ యాజమాన్యం సర్వేలు గురుకులానికి అందించిన ఫర్నిచర్

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

సంస్థాన్ నారాయణపురం: దేశంలోనే మొట్టమొదటిదైన సర్వేలు గురుకుల పాఠశాలకు దివిస్ లేబరేటరీస్ యాజమాన్యం చేయూతనందించింది. ఆ గురుకులానికి రూ. ఒక కోటి విలువైన డ్యూయల్ డెస్కులు మంచాలు పరుపులు బ్లాంకెట్లు డైనింగ్ టేబుల్ లు ప్రయోగశాల పరికరాలు గ్రంథాలయం టేబుల్లు బీరువాలు ఉపాధ్యాయులకు అవసరమైన టేబులు కుర్చీలు, ఇతర పరికరాలు బహుకరించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల నుంచి ఈ గురుకుల పాఠశాలకు రూ ఒక కోటి విలువైన పరికరాలను సమకూర్చామని దివిస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ తెలిపారు. సర్వేలలోని తెలంగాణ గురుకుల పాఠశాల భవన సముదాయం ప్రారంభోత్సవం సందర్భంగా బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి పాఠశాలకు అప్పగించారు. దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలో భాగంగా సర్వేలు గురుకులానికి చేయూతనందించినందుకు ఎమ్మెల్యే అభినందించారు. తాను కోరగానే స్పందించి సహాయం అందించినందుకు దివిస్



జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.

## 29న జరిగే..దీక్ష దివాస్ కార్యక్రమం జయప్రదం చేయండి



తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

ఈ నెల 29న సూర్యాపేట జిల్లా కేంద్రం లో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న.. దీక్షా దివాస్.. కార్యక్రమానికి వేలాదిగా ప్రజలు తరలి రావాలని పిలుపు ని చ్చారు.. తుంగతుర్తి లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ గారు చేసిన ప్రాణ త్యాగం అజరామరమైనదని అన్నారు.. ఆనాటి సమైక్య పాలకుల ద్వంద నీతికి. తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి నోచుకోక పోవడం. వెనుకబాటుకు గురైన పరిస్థితులను చూసిన కెసిఆర్ గారు అహింస పద్ధతి లో చేస్తున్న పోరాటం లో భాగంగా 2009నవంబర్ 29న ప్రాణ త్యాగానికి సిద్దమై ఆమరణ నిరాహారా దీక్ష ప్రారంభించి. కెసిఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో. అని నినదించిన రోజే మన తెలంగాణ.. దీక్షా దివాస్.. కార్యక్రమం అని అన్నారు.. కెసిఆర్ గారి త్యాగం. పట్టుదల. వారు చేసిన కృషి భవిష్యత్ యువతరాలకు తెలియ చేసేవిధంగా సూర్యాపేట జిల్లా కేంద్రం లో నిర్వహిస్తున్న..దీక్షా దివస్.. కార్యక్రమం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానిరాములు గౌడ్.. మండల నాయకులు గుండాగానీ దుర్గయ్య.గుడిపాటి వీరయ్య. మల్యాలరాములు. మాజీ సర్పంచ్ లు లాకావత్ యాకునాయక్. గుగులోత్ విరోజీ నాయక్ పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్. గోపగాని వెంకన్న. గాజుల సోమయ్య. వెంకటేష్..తదితరులు పాల్గొన్నారు

## భవితా కేంద్రాన్ని సందర్శించిన



దివ్యాంగ బాలబాలికల జిల్లా సమన్వయకర్త రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

చింతకాని మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో గల దివ్యాంగ బాల బాలికల భవితా కేంద్రానికి ఖమ్మం జిల్లా దివ్యాంగ బాలబాలికల జిల్లా సమన్వయకర్త రాజశేఖర్ సందర్శించారు. ఫిజియోథెరపీ క్యాంపులో పాల్గొన్న పిల్లలు వారి తల్లిదండ్రులు మాట్లాడి ఫిజియోథెరపీ వలన కలిగే ఉపయోగాలను వారికి వివరించారు .అదేవిధంగా ప్రతి బుధవారం ప్రభుత్వం వారు మన మండల లోని లచ్చ గూడెం లో ఉన్న దివ్యంగబాలబాలికల భవితా కేంద్రంలో ఉచితంగా శరీరక దివ్యంగబాలబాలికలకు నిర్వహించే ఫిజియోథెరపీ క్యాంపులో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కేజీబీవీ,యుఆర్ఎస్, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలి



టీఎస్ యుటిఎఫ్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కెజిబివి),అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ (యుఆర్ఎస్),సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది, వర్కర్లు అందరికీ పోస్టుకు తగ్గ మినిమం వేతనం మంజూరు చేయాలని టీఎస్ యుటిఎఫ్ , చింతకాని మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మినిమం టైం స్కేల్ సాధన కోసం బుధవారం రోజు జిల్లా వ్యాప్తంగా కేజీబీవీలు,యుఆర్ఎస్ ల ఎదుట భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించామని చింతకాని అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు జీడీఎస్వీ రమణ, తోటకూరి శ్రీనివాసరావు తెలియజేశారు. లచ్చగూడెం కేజీబీవీ నందు అధ్యక్షులు జీడిఎస్వీ. రమణ, నిరసన ప్రదర్శనలకు హాజరై మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కేజీబీవీ, యుఆర్ఎస్ లలో కేర్ టేకర్లనునియమించాలని, పిల్లల డైట్ చార్జీలు పెంచి, నాణ్యమైన భోజనం అందించాలని, వర్కర్ నుండి స్పెషలాఫీసర్ వరకు చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే జనవరి 7న జిల్లా కేంద్రంలో నిరాహార దీక్ష ,ఫిబ్రవరిన చలో అసెంబ్లీ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కేజీబీవీ ల బాధ్యులు కాంత కుమారి, విజయలక్ష్మి ,ఆశాకిరణ్, కళావతి, అనూష, కాంచన, నాగేంద్ర, సి ఆర్టీ లు, పిజిసిఆర్టీలు, సమగ్ర శిక్ష సీఆర్పీలు పద్మజ,యుటిఎఫ్ మండల నాయకులుఉదారపు నాగేశ్వరరావు ,కృష్ణారావు , వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య ,నరసింహారావు, జమలయ్య, ఎం .శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండల్ లక్ష్మా పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రైతులకి 500 రూపాయల బోనస్ ఇవ్వడం వల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి సీఎం రేవంత్ రెడ్డి కి ,బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి ల చిత్రపటాలకి బుధవారం పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోసుల మల్లయ్య, ఎం నర్సింలు, ఎస్.కె ఉమర్, వి కృష్ణ, ఎన్ సుమన్, కుర్లెపు సాయిలు, చింత శ్రీనివాస్, చింత గోపాల్, ఎన్ బాలయ్య, గుల్ల పెద్ద రాజు, ఎస్కే కాజ్ , గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,పాల్గొనడం ,జరిగింది.

TIMES OF VARTHA (28-11-2024)MADK_times of varha main (13-2).qxd 11/28/2024 6:39 AM Page 5



## వీరయ్య కి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే కొండబాల



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

స్వాతంత్ర సమరయోధులు అంబటి వీరయ్య కి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరావు .కార్యక్రమంలో మంకెన రమేష్, అంబటి వెంకటేశ్వరరావు, కోప్పూరి పూర్ణయ్య,కంభం వీరభద్రం ,ముత్తినేని వెంకటేశ్వరరావు ,నారగాని శ్రీను, అంబటి లచ్చయ్య,ఎల్లంపల్లి అప్పారావు, అంబటి ఆనందరావు ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులు
## ఆర్టీసీ అధికారులు పట్టించుకోరు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణ పరిధిలోని బస్టాండ్ లో మ్యాన్ హోల్ దా దాపుసంవత్సరంనుండితెచ్చుకొనిఉండటం భయాందోళనకు గు రిచేస్తుంది. వేలాది ఆర్టీసీ బస్సులు, అటువైపు స్కూల్ కి, కాలే జీకివెళ్లేవిద్యార్థులు,పాదాచారులు ,ద్విచక్రవాహనా లుప్ర యా ణించే రోడ్డు పక్కన మ్యాన్ హోల్ తెరిచి ఉన్న మున్సి పా లిటీ అధికారులనిర్లక్ష్యంప్రయాణికులకు ఇబ్బందిగా మారి ం ది. రా త్రి సమయంలోమరింతఇబ్బందికరంగా మారింది. మ్యాన్ హోల్ తీర్చుకొని ఉందన్న విషయం ద్విచక్ర వాహనాలుగమ నించకపోతే అంతే సంగతి. కాలినడకన వెళ్లేస్థానికులుత రచూప్రమాదాలకు గు రి అవుతున్నారు. ఇటు ఆర్టీసీ అధికారులు గానీ, అటు మున్సిపల్ అధికారులు గానీ, ఇలాంటి చర్యలు చేపట్టకుండా చూసీ చూడనట్లుగా వ్యవహరించడం ప్రయాణికులకు గుదిబండగా మారింది .తక్షణమే మరమ్మతులు చేపట్టిసమస్యనుపరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా!



# సాయిబాబాఆలయ నిర్వాహకులు ఐక్యవేదిక సమావేశంలో పాల్గొన్న బాన్సువాడ ప్రతి నిధులు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

తెలంగాణ షిరిడి సాయి భక్త ఐక్యవేదిక వారి ఆహ్వానం మేరకు బుధవారంబాన్సువాడహనుమాన్ సాయి బాబా ఆలయ కమిటీ ప్రతినిధులు వెళ్లడం జరిగింది. తెలంగాణ సాయిబాబా ఆలయ నిర్వాహకులఐక్యవేదికసమ్మేళనంముఖ్యఉద్దేశం...షిరిడిసాయిబాబా పైన హిందూ కాదు ముస్లిం అని జరిగే అసత్య ప్రచారాలకు నివారించడానికి షిరిడి సాయి ఆలయ ట్రస్ట్ సీఈవో మహదేవ్ బాబా కి నిత్యం ఆహారంగా రొట్టెలు చేసి పెట్టే లక్ష్మీబాయి మనవడు అరుణ్ సిందే ,రోజు నైవేద్యం సమర్పించే విజయ్ గైక్వాడ్ లు ముఖ్య అతిథిగా విచ్చేసి బాబా గురించి విలువైన ప్రసంగాన్ని ఇచ్చి బాబా ముస్లిం కాదు హిందువు అని మహారాష్ట్ర హైకోర్టుఇచ్చినతీర్పు లేఖలను చూపించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆలయ కమిటీ చైర్మన్ కాపర్తి సంగమేశ్వర్ గుప్తా, కార్యదర్శి వనం అనిల్ కుమార్, కోశాధికారి బండారి విట్టల్, ఉపాధ్యక్షులు ఉప్పరి లింగం, సహాయ కార్యదర్శి దాసరి లక్ష్మణ్ తోపాటు,తదితరులు,పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పాలనలో
## విద్యార్థులకు పురుగుల అన్నం గతి అవుతుంది

### చందూరి హన్మాండ్లు బీజేపీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

నారాయణపేట జిల్లా మగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురైన సం ఘటన చాలా బాధాకారం వారం రోజుల్లోనే మూడు సార్లు ఒకే పాటల శాలలో జరగడం మొదటిసారిగా ఫుడ్ పాయిజన్ అయినప్పుడు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, మండల విద్యాధికారి ,మధ్యాహ్నం భోజనం పెట్టె వారిని తొలగించడం జరిగింది. మరలాఅదే పాఠ శాలలో పుడ్పాయి జన్కావడంతో నారాయణపేట జిల్లా కలెక్టర్ , జిల్లావిద్యాధికారి సంబంధిత అధికా రులపై చర్య తీసుకోవడంజరిగింది.ఇలాంటిసంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠ శాలలు హాస్టల్లో, గురుకులాలలోతరచుగాజరుగుతున్నాయి.ఈవిషయం పైస్వయం గాతెలం గాణ రాష్ట్రం ముఖ్యమంత్రి వేములవాడలో జరిగిన బహిరంగ సభలోప్రభుత్వ పాఠశా లలో,గురుకులాలలో, హాస్టల్లో నాణ్యమైన భోజనం అందడం లేదని చెప్పారు నాసిరకం బియ్య ం, కూరగాయలు పెట్టడం వల్లనే విద్యార్థులు ఇబ్బదులకు గురవుతున్నారని ఈవార్తలు ప్రతి రోజుపేపర్లో, టీవీల్లో, చూస్తున్నానని అంగీకరించారు ఇలాంటి సంఘటనతరచుగాజరు గుతున్నప్పటికీ విద్యాశాఖ మాత్రం సీఎం రేవంత్రెడ్డిదగ్గరేఉండడంప్రభుత్వం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కనీసం విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయలేదు రాష్ట్రంలో విద్యార్థులకుఉ డకనిఅన్నం,బియ్యంలోతెల్లాపురుగులు,కుళ్లిపోయిన కూరగాయలు,కోడి గుడ్లు, పసిపోయిన పప్పు, పాడైపోయిన సాంబారు,ఉకుమ్మలోఈగలు,చేట్నీలో బొద్దింకలు కాలం చెల్లిన పదార్థాలు తెలంగాణ లో ఇలాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. వంట గదిలో శుభ్రంగా ఉండవు, వంట పాత్ర లు సరిగా కడగారు, ఏటు చు సిన అపరిశుభ్రత, దుర్గదం మమ్మల్ని ఎవరు అడుగుతారు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మేము పెట్టిందే తినాలి, అన్నం పెట్టడమే గొప్పగా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పేదపిల్లలుకదాపట్టించుకునే వారుకరువయ్యారు. విద్యార్థుల ప్రాణాలు పోతున్న అధికారులు మాత్రం కదలడం లేదు. వందల సంఖ్యలో విద్యార్థులు హాస్పిటల పాలవుతున్నారు. ఇప్పటివరకు కొంత మంది విద్యార్థులు కూడా చనిపోయారు. ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తున్న అధికారుల నిర్లక్ష్యం మాత్రం క్లియర్గాకనిపిస్తా ఉంది. పేద విద్యార్థులకు భోజనం పెట్టనిప్రభుత్వంఎందుకనివిద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వ అధికారుల పిల్లలు, ముఖ్యమంత్రి , మంత్రుల పిల్లలకు ఇలాంటి భోజనమేతింటూన్నారా? ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలపై అత్యవసరసమావేశంఏర్పాటుచేసి ,పేదవిద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు .

## కోటగిరి మండల్ మాజీ జెడ్పిటిసి సభ్యులు శివరాజ్ దేశాయ్
## మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పోచారం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివరాజ్ దేశాయ్ వారి కుమారుడు రాజు దేశాయ్ లో బుధవారం జరిగిన కారు ప్రమాదంలో మృతి చెందడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసినతెలంగాణ రాష్ట్రప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారంశ్రీనివాసరెడ్డి .ప్రమాదం విషయం తెలుసుకున్న పోచారం హుటాహుటిన హైదరాబాద్ నుండి సంఘటన జరిగిన సంగా రెడ్డి – నాందేడ్ హైవే లోని అల్లాదుర్గం ప్రాంతానికి చేరుకున్నారు.ప్రమాద స్థలాన్ని పరిశీలించిన పోచారం కి కోటగిరి నాయకులు జరిగిన సంఘటనను వివరించారు.అనంతరం జోగిపేట్ ప్రభుత్వ ఆసుపత్రిలోమృతదేహాలను పరిశీలించిన పోచారంశివరాజ్ దేశాయ్తోనాకు నలబైసంవత్సరాల అనుబంధం ఉంది,సన్నిహితుడైన దేశాయ్ ఇలా రోడ్డు ప్రమాదంలో అర్థాంతరంగా మృత్యువాతపడటం తననుతీవ్రంగాకలిచివేసిందని బాధపడ్డారు. ఆసుపత్రి వైద్యులతో, పోలీస్ అధికారులతో మాట్లాడి త్వరితంగా పోస్టుమార్టంజరిపించి మృతదేహాలను వారిస్వస్థలంకోటగిరి మండలం బస్వాపూర్ పంపించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేశాయ్ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు,తదితరులు, ఉన్నారు..

## సంగారెడ్డి జిల్లాలో కారు ప్రమాదం..కొడుకు ,తండ్రి, మృతి





### భార్య ,కోడలు, పరిస్థితి విషమం
### మృతి చెందిన వారు కోటగిరి మాజీ జెడ్పిటిసిసభ్యులు, ఆయన కుమారుడు
### కోటగిరి, పొతంగల్,మండలాల్లోవిషాదఛాయలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

సంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బాన్సువాడ నియోజకవర్గం వాసులు తండ్రి, కొడుకు, కారు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందగా, భార్య, కోడలు, పరిస్థితి విషమంగా ఉంది. వివరాలు లోకి వెళ్తే బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి సభ్యులు శివరాజ్ దేశాయ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఆయన కుమారుడు రాజశేఖర్ సంగారెడ్డి జిల్లా జోగిపేట్ వద్ద జరిగిన కారు ప్రమాదంలో మృతి చెందారు. హైదరాబాద్ నుంచి తమ స్వగ్రామానికి కారులో వస్తుండగా, కారు ప్రమాదంలో తండ్రి శివరాజ్ దేశాయ్, ఆయన కుమారుడు రాజశేఖర్ అక్కడికక్కడ మృతిచెందగా, శివ రాజ్ భార్య లక్ష్మీబాయి, రాజశేఖర్ భార్య అరుణకు తీవ్ర గాయాలు అయ్యాయి. వీరి పరిస్థితి విషమంగా ఉంది .ఈ ఘటన పట్ల బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి లు తీవ్ర సంతాపవ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కోటగిరి జెడ్పిటిసి సభ్యులుగా శివరాజ్ దేశాయ్ పనిచేసి ప్రజల సేవకు అంకితమయ్యారు. ఆయన కుమారుడు రాజశేఖర్ బాన్సువాడ ప్రభుత్వాసుపత్రిలో ఫార్మసిస్టుగా పనిచేస్తున్నారు. కారు ప్రమాద విషయం తెలియగానే కోటగిరి ,పోతంగల్ మండలాల్లో విషాదఛాయలు అనుముకున్నాయి. వారి మృతి పట్ల పలువురు నాయకులు కార్యకర్తలు తమ ప్రగాఢ సానుభూతిని ,సంతాపాన్ని, వ్యక్తం చేశారు. వారి మరణం తీరనిలోటని పలువురు పేర్కొన్నారు.

## బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయికి మర్యాదపూర్వకంగా
## కలిసిన పిట్లం మార్కెట్ కమిటీ ఏఎంసీ చైర్మన్



టైమ్స్ ఆఫ్ వార్త-పిట్లం

బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ మమ్మద్ నగర్ మండలంలోని సబ్ మార్కెట్ యార్డ్ మరియు గోదాం స్థలం కేటాయించడం గురించి మరియు పిట్లం మండలంలోని గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ పట్టాల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి విషయాన్ని సబ్ కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించారు ఇట్టి కార్యక్రమంలో అడ్వకేట్ రామ్ రెడ్డి మరియు మమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి గుర్రపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద సంఘటన స్థలాన్ని సందర్శించి, సహాయక
## చర్యలో పాల్గొన్నమాజీఎమ్మెల్యేఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

కాంగ్రెస్ పార్టీ సీనియర్నాయకులు శివరాజ్ దేశాయ్ మాజీ జెడ్పిటిస బస్వాపూర్ కోటగిరి మండలం కొద్దిసేపటి క్రితం యాక్సిడెంట్లో ఈ లోకాన్ని విడిచిపెట్టివెళ్లిపోయారు. కుటుంబ సభ్యులతోప్రయాణంచేస్తుంటే జోగిపేట వద్ద యాక్సిడెంట్ జరిగింది. వారి కుమారుడు రాజు దేశాయ్ సైతం చనిపోయారు .ఈ విషాద వార్త తెలియగానే బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి హాస్పిటల్ ,పోలీస్ సిబ్బందితో మాట్లాడి తదుపరి కార్యక్రమాలకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. జోగిపేట్ గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకువెళ్తున్నారు. ఏనుగు రవీందర్ రెడ్డి సైతం ఇక్కడికి చేరుకోనున్నారు. సహాయక చర్య లో నిమగ్నమయ్యారు .అయిన వెంటనే కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు,తదితరులు,ఉన్నారు.

## మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు

### తుంగతుర్తి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి







టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా తన నియామకానికి సహకరించిన మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి,తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మందుల సామేల్ గారికి , మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెల్పుతు, మర్యాదపూర్వకంగా కలిసిన తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డిగారు.

## కార్తీక మాస వనభోజనాలు చేసిన
## అయ్యప్ప దీక్ష స్వాములు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ అయ్యప్ప దీక్ష స్వాములు సర్వాపూర్ గ్రామంలో మనోహర్ గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం కార్తీక వనభోజనాలు చేశారు. దామోదర భగవానుని, అయ్యప్ప స్వామి చిత్రపటాలు పెట్టి ఉసిరి చెట్టు కింద పూజలు చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున గురుస్వామి మాట్లాడుతూ ఉసిరి చెట్టు కింద భోజనాలు చేయడం శాస్త్రీయంగా ఉత్తమమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు దత్తు మహారాజ్, చంద్రశేఖర్ ,సోనీ శర్మ లు పాల్గొన్నారు.

## పోటు ప్రసాద్ కి నివాళులర్పించిన
## సిపిఐ, కాంగ్రెస్ పార్టీల నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కి చింతకాని మండల సిపిఐ, కాంగ్రెస్ పార్టీల నాయకులు జమ్మల జితేందర్ రెడ్డి, కిలారి మనోహర్ ,దూసరి శ్రీరాములు,పావులూరి మల్లికార్జునరావు,దూసరి గోపాలరావు, ఆళ్ల రవీంద్ర, కాంద్రపిచ్చయ్య , బొర్రా ప్రసాద్ తదితరులు నివాళులర్పించారు.

## చింతకాని సొసైటీలో

### సొసైటీ భీమా చెక్కు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



చింతకాని సొసైటీలో సభ్యత్వం కలిగిన నేరడ గ్రామానికి చెందిన రైతు మంకెన సీతారాములు ఇటీవల మృతి చెందగా, ఈరోజు వారికి సొసైటీ భీమా ద్వారా వచ్చిన రూ.50000/- ( యాభై వేలు) ల చెక్కు వారి భార్య మంకెన పద్మ కి చింతకాని సొసైటీ కార్యాలయం లో సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మారగాని శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 28-11-2024
6

# కొండేటి తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే మాటలు మానుకో...

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు పోశాల వెంకన్న, యువజన కుల్ల యాకాంతం**



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:
కార్యకర్తగా కొండేటి శ్రీధర్ ను అక్కున చేర్చుకుని పిలిచి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేను చేసిన కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీపై తప్పుడు వ్యాఖ్యలు చేయడమంటే తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడమేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, యూత్ నాయకులు కుల్ల యాకాంతం అన్నారు. బుధవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యల పట్ల వారు మండిపడ్డారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో పార్టీని, తనను నమ్ముకున్న కార్యకర్తలను వదిలేసి బీజేపీలోకి వెళ్లిన కొండేటికి కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక అర్హత లేదని అన్నారు. నేడు అనుభవిస్తున్న పదవులకు, గుర్తింపుకు, నీ రాజకీయ జన్మకు కారణం కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని మరిచి మాట్లాడేందుకు కొండేటి శ్రీధర్ సిగ్గుపడాలని విమర్శిం చారు. సిగ్గుమాలిన వ్యాఖ్యలు చేసి నీవు రాజకీయ పబ్బం గడుపుకుంటూ పార్టీ పెద్దల మెప్పు పొందుతావేమో గాని కాంగ్రెస్‌ని విమర్శిస్తే నీ కుటుంబ సభ్యులే నిన్ను చీదరించుకుం టారనే విషయాన్ని కొండేటి గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. దేశంలో దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ వర్గాలను ఆదరించి సమాజంలో ఆత్మగౌరవంతో బ్రతికేందుకు అవస రమైన కనీస అవసరాల్కైన కూడు, గూడు, గుడ్డను సమ కూర్చుకునే విధంగా బీద ప్రజల సంక్షేమాన్ని సాధించి పెట్టింది కాంగ్రెస్ పార్టీ కాబట్టే దశాబ్దాల కాలం ఈ దేశాన్ని పాలించిన విషయం కొండేటి శ్రీధర్‌కు మరోసారీ గుర్తు చేయాల్సి రావడం ఆయన రాజకీయ అవగాహనను ప్రశ్నించుకోవాలని సూచిం చారు. ఎమ్మెల్యేగా ఆయన పాలన చేసిన సమయంలో కాంగ్రెస్ పార్టీ ఏ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించిందో కొండేటికి గుర్తులేకుండా పోతే కాంగ్రెస్ పార్టీ తరపున మేమే ఓ వాహనం ఏర్పాటు చేసి నియోజకవర్గంలో ప్రతి ఊరు వాడ తిప్పుతామని, నాడు ప్రభుత్వం చేసిన సంక్షేమం అభివృద్దే ఆయనకు సమాధానం చెబుతాయని సవాల్ విసిరారు. కొండేటి ఈ సవాల్‌ను స్వీకరించే దమ్ముంటే ముందుకు వచ్చి గ్రామాల్లో పర్యటించిన తర్వాత అభివృద్ధిపై మాట్లాడాలని అన్నారు.

**అనతికాలంలోనే రూ.67 కోట్లతో అభివృద్ధి పనులు**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి పేర రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 67 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసిందని ఎద్దు సత్యనారాయణ, కుల్ల యాకాంతం స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల వారి వివరాలు కావాలంటే బీజేపీ నాయకులకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అవగాహన లేని వ్యాఖ్యలు చేసి ప్రజల్లో నవ్వుల పాలు కావడమే కాకుండా ప్రజాగ్రహానికి గురి కాకుండా అవగాహనతో మాట్లాడడం నేర్చుకుంటే అందరికి మంచిదని జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ హితవు పలికారు.

# ఢిల్లీ జాతీయ ఓబిసి సదస్సులో పాల్గొన్న వనమాల

టైమ్స్ఆఫ్ వార్త-బ్యూరో:



ఢిల్లీలోని టౌల్ కి టోరా స్టేడియంలో జాతీయ కాంగ్రెస్ అనుబంధ సంఘాల సదస్సును భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కార్యక్రమానికి, నిర్వాహకులు కొప్పుల రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తెలంగాణ నుంచి జాతీయ కాంగ్రెస్ ఓబిసి నాయకులు వనమల రమేష్ నేత, ఎస్సీ సెల్ చైర్మన్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న, జాతీయ కోఆర్డినేటర్లు మురళి, ఆంధ్ర సరోజ్ తెలంగాణ కేతూరి వెంకట్, కత్తి వెంకటస్వామి, రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్ సయ్యద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ పార్టీకి భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేశారు.

# మృతురాలి కుటుంబానికి బిజెపి జిల్లా అధ్యక్షుడి పరామర్శ

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



ఇటీవలే మృతి చెందిన మృతురాలి కుటుంబాన్ని వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ పరామర్శించారు. వర్ధన్నపేట మండలంలోని కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన నాంపెల్లి శేఖర్ తల్లి నాంపెల్లి యాదమ్మ కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ బుధవారం మృతురాలి స్వగృహానికి చేరుకొని మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి జడ సతీష్, నాయకులు మహమ్మద్ రఫీ, బూత్ అధ్యక్షులు చిర్ర రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్నేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు భాను ప్రసాద్

**మార్నేని దంపతులకు హనుమాన్ రాగి విగ్రహం బహుకరణ**



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:
టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావును వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు పత్రి భాను ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ కలిశారు. బుధవారం టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు జన్మదినం సందర్భంగా ఐనవోలు మండల కేంద్రంలోని మార్నేని స్వగృహంలో వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ నాయకులు పత్రి భాను ప్రసాద్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్నేని రవిందర్ రావు మధుమతి దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి హనుమాన్ రాగి విగ్రహాన్ని బహుకరించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోజిరెడ్డి, దాడి యాదగిరి, శ్రీపాద సతీష్, హరీష్ రెడ్డి, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలి : రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి
మిస్టర్ వరల్డ్ - 2024 బాడీ బిల్డర్ లను అభినందించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, బోయిన్ పల్లి ఆర్.ఆర్ నగర్ లోని పవర్ ఫిట్నెస్ జిమ్ కు చెందిన పంకజ్ కుమార్ మౌర్య, బి.రంజిత్ బాడీ బిల్డర్లు థాయిలాండ్ లో నిర్వహించిన 2024 మిస్టర్ వరల్డ్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ లో పథకాలు సాధించిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా పథకాలను తీసుకోవడం జరిగింది,70 కిలోల కేటగిరిలో స్వర్ణ పథకం సాధించిన పంకజ్ కుమార్ మౌర్య 60 కిలోల క్యాటగిరిలో కాంస్య పథకాన్ని సాధించిన బి.రంజిత్, వారిద్దరిని రాజేశ్వరరావు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు, అలాగే ఈ విజయానికి తోడ్పడిన ట్రైనింగ్ కోచ్ మొహమ్మద్ జమీర్ ని కూడ రాజేశ్వర్ రావు అభినందించారు...



# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మహిళా రైతు

**సన్న ధాన్యానికి రూ.25,600 బోనస్ రావడంతో సంతోషం వ్యక్తం**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి మహిళా రైతు పిన్నింటి నిర్మల కృతజ్ఞతలు తెలిపారు. దమ్మన్నపేట గ్రామానికి చెందిన మహిళా రైతు పిన్నింటి నిర్మల మాట్లాడుతూ వర్ధన్నపేట మండలంలోని వానకాలం (ఖరీఫ్) 2024-25 సీజన్‌లో, తమ పొలంలో కేఎన్ఎం-1638 సన్న వడ్ల రకానికి చెందిన వరిని 2 ఎకరాల 10 గుంటల విస్తీర్ణంలో సాగు చేయడం జరిగిందని, తమ పొలం నుండి మొత్తం 51.20 క్వింటాల సన్నధాన్యం వరి దిగుబడి వచ్చిందని, ఈ వరి తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రానికి విక్రయించడం జరిగిందని తెలిపారు. ప్రతి క్వింటాలకు కనిష్ట మద్దతు ధర ఎంఎస్పి రూ.2320 చొప్పున అమ్మిన ధాన్యం మొత్తానికి రూ. 1,18,784 లభించడం జరిగిందని, ఈ మొత్తాన్ని కొనుగోలు చేసిన 48 గంటలలోనే నా బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అదనంగా ప్రభుత్వం ప్రకటించిన ప్రతి క్వింటాపైన రూ.500 బోనస్‌ను నాలుగు రోజుల్లో నా బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. సన్నధాన్యానికి బోనస్ రూపంలో లభించిన మొత్తం రూ.25,600 లభించిందని అన్నారు. సన్న ధాన్యానికి ప్రతి రైతుకు కనిష్ట మద్దతు ధర రూ.2320, అదనంగా రూ.500 బోనస్ కలిపి రూ.2820 లభించడం మాలాంటి రైతులకి ఆర్థికంగా ఎంతగానో ఉపయోగకరంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా, వ్యవసాయ ఖర్చులు, అనగా కూలీల ఖర్చులు, రసాయన పురుగు మందుల ధరలు, ఎరువుల ధరలు, ఇతర ఇన్పుట్‌ల ధరలు గణనీయంగా పెరుగుతున్న ఈ పరిస్థితుల్లో, ప్రభుత్వం అందించిన బోనస్ మాకు ఎంతో ఉపశమనం కలిగించిందని తెలిపారు. మా కుటుంబం తరపున ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, రైతుల శ్రమను ఆదరించి, అదనపు బోనస్‌తో రైతుల ఆర్థిక స్థిరత్వానికి సహాయం చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఈ విధంగా రైతుల సంక్షేమం కోసం చర్యలు చేపడుతుండడం అభినందనీయమని అన్నారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చితేనే ప్రభుత్వాలకు మనుగడ

**ఉస్మానియా యూనివర్సిటీ సోషల్ సైన్స్ మాజీ డీన్ రిటైర్డ్ ప్రొఫెసర్ కె.శ్రీనివాసులు**

**కేయూలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు**



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:
ప్రజల ఆకాంక్షలు నెరవేర్చితేనే ప్రభుత్వాలకు మనగడ ఉంటుందని, ప్రజలకిచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలు చేసినప్పుడే సంక్షేమ అభివృద్ధి సాధ్యమని, తద్వారా మాత్రమే దేశంలో, రాష్ట్రంలో సుస్థిరపాలన నెలకొంటుందని ఉస్మానియా యూనివర్సిటీ సోషల్ సైన్స్ మాజీ డీన్ రిటైర్డ్ ప్రొఫెసర్ కె. శ్రీనివాసులు తెలిపారు. బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయం సెనేట్ హాల్ లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలు, వాగ్దానాలు రాజకీయ పనితీరు అనే అంశంపై జాతీయ సదస్సు రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉస్మానియా యూనివర్సిటీ సోషల్ సైన్స్ మాజీ డీన్ రిటైర్డ్ ప్రొఫెసర్ కే శ్రీనివాసులు మాట్లాడుతూ... అణగారిన ప్రజలను జీవితాంతం ఆర్థికంగా, ఆత్మ గౌరవంతో జీవించేలా చేసేవే నిజమైన సంక్షేమ పథకాలని, కులం, మతం, ఓట్లు, సీట్లు, రాజకీయ అధికార ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వాలు పథకాలు తెస్తే పాలకులే సమాజాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టినట్లవుతుందన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ ప్రజల ప్రజాస్వామిక, ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చలేక పోయిందని, ప్రలోభ పూరిత వాగ్దానాలు, మాటలతో పాలన కొనసాగించడం వల్లనే అధికార పీఠం కోల్పోయిందన్నారు. 2014 నుండి 2023 వరకు తెలంగాణ విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడిందని, విశ్వవిద్యాలయాల అభివృద్ధికి, నాణ్యమైన పరిశోధనల కు సరిపడా నిధులు కేటాయించక పోవటం, ఖాళీగా ఉన్న అధ్యాపక ఖాళీలను భర్తీ చేయకపోవడంతో నేడు విశ్వవిద్యాలయాల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ అడప సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం ఎన్నో చారిత్రాత్మక సామాజిక, ప్రజాస్వామిక, సాంస్కృతికోద్యమాలకు పురిటి గడ్డ అని, ఈ మట్టిలో పుట్టిన ప్రతిబిడ్డ దిక్కారస్వరానికి, చైతన్యానికి ప్రతిక అని అన్నారు. నేటితరం విద్యార్థులు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వస్తున్న మార్పులను శాస్త్రీయ దృక్పథంతో అవగాహన చేసుకొని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. నేటికీ దేశంలో, రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి కుల, మతాలను ఉపయోగించుకోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను విస్మరిస్తే ప్రజలే ప్రభుత్వాలను విస్మరిస్తారనే విషయాన్ని అధికార రాజకీయ పార్టీలు గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ. హరిప్రసాద్, ప్రొఫెసర్ టి.మనోహర్, ప్రొఫెసర్ ఆర్.మల్లిఖార్జున రెడ్డి, ప్రొఫెసర్ వి.రామచంద్రం లు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు, ప్యానల్స్ స్పీకర్లకు మధ్య ప్రశ్నలతో కూడిన సమాధానాల చర్చ కొనసాగింది. రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య, డాక్టర్ వి.సత్యనారాయణ, డాక్టర్ వి.నాగరాజు, డాక్టర్ లలిత కుమారి, డాక్టర్ విజయ్, డాక్టర్ లక్ష్మీ నారాయణ, డాక్టర్ టి.సంజీవ్ లతో పాటు రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గొప్ప మనసు చాటుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**నిరుపేద ప్రజలకు విద్యార్థులకు ఎలాంటి కష్టాలు వచ్చినా తాను అండగా ఉంటా : ఎమ్మెల్యే కృష్ణా రావు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి
కూకట్ పల్లి నియోజక వర్గంలోని ఓల్డ్ బోయిన్ పల్లి హఫీజ్ పేట్ లో మదర్సా సిరాజుల్ ఉలుం లో 400 మంది చదువుకునే విద్యార్థులు, మౌల్ సాబ్ కరెంటు బిల్లులు కట్టలేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి పరిశీలించారు. అనంతరం చదువుకునే విద్యార్థులు మౌల్ సాబ్ ఇబ్బందులు పడకుండా కరెంట్ బిల్లు కట్టకుండా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు ఎమ్మెల్యే సొంత నిధులు 26 లక్షల రూపాయలతో సోలార్ పవర్ ప్లాంట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు విద్యార్థులకు అన్ని వర్గాల వారికి ఎలాంటి కష్టాలు వచ్చినా తాను అండగా ఉంటానని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తనను సంప్రదించవచ్చని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, మౌలానా ఖలీద్ సాహెబ్, మౌలానా సాబీర్ సాహెబ్, మార్గుబ్ అలం సాహెబ్, నరేందర్ గౌడ్, గౌసుద్దీన్, ఇర్ఫాన్ సాహెబ్, సయ్యద్ సాహెబ్ జంగయ్య, మెహరాజ్, హెూమర్ , బాబా కబీర్ విజయ్ హరినాథ్, షేక్ అహ్మద్ లు పాల్గొన్నారు...

# మాదిగల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలి

**మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దేపాక రవీందర్**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:
పార్టీలకు, సంఘాలకు అతీతంగా మాదిగ జాతిని ఒకే వేదిక మీదకు తీసుకురావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీందర్ మాట్లాడుతూ డిసెంబర్ రెండో తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సంఘం ఏర్పడిన అనతి కాలంలోనే రాష్ట్రంలో తన ఉనికిని చాటుకుంది రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి కృషి చేసింది కీలకమైన అంశాల మీద వివిధ రంగాల్లో పనిచేస్తున్న మన మాదిగ జాతి బిడ్డలను కదిలించింది ఒక తాటి నిధికి తెచ్చే ప్రయత్నం చేస్తున్నది అయితే జాతి ఐక్యత మరింత బలోపేతం కావడానికి మాస్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మనం వేసిన అడుగు మొదటిదే మనం నడవాల్సిన దూరం ఎంతో ఉందన్నారు. కాబట్టి మాదిగ జాతి ఐక్యతను మరింత పెంచుకోవడానికి బలమైన శక్తిగా రూపాంతరం చెందడానికి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి డిసెంబర్ 2న రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు నిర్వహించి సమావేశ చేయాలని భావించామన్నారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ సంఘం నిర్మాణం రాష్ట్ర కమిటీలు జిల్లా కమిటీలు మండల గ్రామ కమిటీల ఏర్పాటు అనేక అంశాలపై చర్చించి ప్రజాక్షేత్రంలో సమస్యల మీద పోరాడటం జాతిని ఐక్యం చేయటం ప్రధాన ఎజెండాగా తీసుకొని భవిష్యత్ కార్యాచరణ ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐ ఆర్ టి ఎస్ అధికారి అప్పికట్ల భరత్ భూషణ్, రిటైర్డ్ ప్రొఫెసర్ పోలెపొంగు ముత్తయ్య, బంద్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామి, హైకోర్టు ఎక్స్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముత్యాలమురళీధర్, ఓఎన్జిసి రిటైర్డ్ జిజిఎం ఇమ్మడి విజయ్ పాల్ తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి జాతి ఐక్యం కోరుకునే ప్రతి ఒక్కరూ హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాస్ రాష్ట్ర నాయకులు జన్ను రాములు, మారపల్లి ఎల్లయ్య, మరిపట్ల మస్తాన్, మరిపట్ల భాస్కర్, చిదురాల శ్యామ్సన్ తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 28-11-2024


## నివాసాలకు దూరంగా చెత్తను డంపింగ్ చేయాలి

టైమ్స్అఫ్ వార్త-ఖిలా వరంగల్:



నివాసాలకు దూరంగా చెత్తను డంపింగ్ చేయాలని నాగమయ్య గుడి ప్రాంత ప్రజలు పాలకుల ను, అధికారులను కోరారు. బుధవారం వరంగల్ జిల్లా ఖిలావరంగల్ మండలం ఉర్సు ప్రాంతమంతా పొగమయంగా మారింది. నాగమయ్య గుడి ప్రాంతంలో గత 5 సంవత్సరాల నుండి మున్సిపాలిటి వారు చుట్టు ప్రక్కల చెత్తను అంతా మున్సిపల్ టాక్టర్లు, వాహనాల ద్వారా తీసుకొచ్చి చెత్తను డంపింగ్ చేస్తున్నారు. తద్వారా వచ్చే దుర్వాసనతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా అక్కడున్న వ్యర్ధాలను కాల్చడం వలన విపరీతమైన పొగ వ్యాపించి, గత 5 రోజులుగా చిన్న పిల్లల నుండి పెద్దవారి వరకు ఆ పొగ పీల్చడంతో రోగాల బారిన పడుతున్నారు. శ్వాస తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నామని అక్కడి ప్రజలు అన్నారు. దాంతో ఆ పొగను చూసి స్థానికులు ఫైరింగ్ స్టేషన్కు ఫోన్ చేయగా, వారు స్పందించి హుటాహుటిన వచ్చి మండుతున్న డంపింగ్ చెత్త మంటలను ఆర్పి, పోగను అదుపు చేశారు. ఇకనైనా పాలకులు, అధికారులు చొరవ తీసుకుని ఈ ప్రాంతంలో చెత్త డంపింగ్ ను నిలిపేసి, మళ్ళీ ఇలాంటి ఇబ్బందులను స్థానికులకు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.నరేందర్, పి.నరేష్ ఎం.గణేష్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంగశాయిపేట సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిల ఏకగ్రీవ ఎంపిక



టైమ్స్అఫ్ వార్త-వరంగల్:

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం పార్టీ రంగశాయిపేట ఏరియా కమిటీ పరిధిలోని శాఖ కార్యదర్శుల మహాసభలు 42 వ డివిజన్లో బుధవారం ఆర్టీవో ఆఫీస్ జంక్షన్ లోని లెనిన్ నగర్ లో జరిగాయి. ఈ సమావేశంలో 41, 42, 43, 44 వ డివిజన్లకు సంబంధించిన పార్టీ శాఖల మహాసభలు నిర్వహించారు. ఇందులో 13 శాఖల నూతన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనీ తెలిపారు. అనంతరం నర్సంపేటలో జరిగే జిల్లా మహాసభలకు రంగ శాయిపేట ఏరియా కమిటీ పరిధి నుండి 15 మందిని డెలిగేట్స్ గా ఎంపిక చేసిన సమావేశానికి మన్నూరు జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తాటికాయల రత్నం, ఎం.ప్రత్యుష జీ.ఓదెలు హాజరై, మాట్లాడుతూ... రంగశాయిపేట ఏరియా పరిధిలో దాదాపు 20 సంవత్సరాలుగా పార్టీలో పనిచేస్తూ బూర్జువా పార్టీ నాయకులు ఎన్ని అలజడులు సృష్టించిన, ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన పార్టీ ఎజెండాగా మలుచుకొని జక్కలొద్ది బెస్తన్ చెరువు భూ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించి నిత్యం ప్రజలతో సంబంధాలు పెట్టుకుని ప్రజల శ్రేయస్సు కొరకు శ్రమిస్తూన్నారన్నారు. నూతన కార్యదర్శులుగా మన్నూరు జ్యోతి, తాటికాయల రత్నం, ఏం.ప్రత్యూష జి.ఓదేలు, సింగారపు దాసు, లావణ్య, మైరున్నిసా ముంతాజ్, ఉసిల్ల శ్రీనివాస్, ఉసిల్ల దీప, మాధవి, రమేష్ శాఖ కార్యదర్శిలు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

## ప్రజల సమస్యల పరిష్కారమే అంతిమ లక్ష్యంనియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ధ్యేయం

**జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి కాలనీ/బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటి పరి ష్కారానికి చర్యలు తీసుకుంటామని,ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన ను సాగిస్తుందని తెలిపారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ, సాయి కాలనీలో స్థానిక నాయకులతో పర్యటించి నూతనంగా నిర్మించాల్సిన సీసీ రోడ్డును పరిశీలించారు అనంతరం స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు,స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కోటిగా పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు ప్రభాకర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీహరి గౌడ్, ఆశీల శివ కుమార్, ప్రసాద్, కిషోర్, రవి, భాను, చలపతి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి హై స్కూల్ను సందర్శించిన మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయ్ కుమారి..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయ్ కుమారి, కూకట్పల్లి హై స్కూల్ ను సందర్శించడం జరిగింది. అదే సమయంలో మధ్యాహ్న భోజనము అమలు తీరును పరిశీలించారు. ఇందులో స్థానిక ఎంఈఓ కిషన్ , ప్రధానో పాధ్యాయులు నరేందర్ రెడ్డి, వెంకట్, తదితరులు పాల్గొన్నారు..

## ఉద్యమకారుల సంకల్ప మహా పాదయాత్రలో వర్ధన్నపేట ఉద్యమకారులు

**రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ని కలిసిన ఉద్యమకారులు**

టైమ్స్అఫ్ వార్త-వర్ధన్నపేట:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన ఉద్యమకారుల సంకల్ప మహా పాదయాత్రలో వర్ధన్నపేట ఉద్యమకారులు పాల్గొన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉ ద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం నుండి వేములవాడ వరకు సంకల్ప మహా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ తో కలిసి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి అనంతరం పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా అనేక పోరాటాలు చేసిన ఉద్యమకారులను గత ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. జార్ండ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన విధంగా ప్రతి ఉద్యమకారుడికి 25 వేల పెన్షన్, 250గజాల నివాస స్థలం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఉచిత ట్రైన్ పాస్, బస్ పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కన్నం కుమారస్వామి, తుమ్మల రవిందర్, ఆరెల్లి నాగార్జున, విలాసారపు వెంకట్, షబ్బీర్, రమేష్, గోధుమల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి

**ఆశ్రమ పాటశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులకు కలుగకుండా అధికారులు చర్యలు చేపట్టాలి**

**ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వైద్యం అందించాలి : జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు శుద్ధి చేసిన ధాన్యం కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం కొత్తగూడ మండలం పోగుల్లపల్లి, ఓటాయి, రేన్యాతండ, సాయిరెడ్డిపల్లి, గంగారం మండలం కోమట్ల గూడెం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగాకుండా కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యాచ్చర్ వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. అక్కడ పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవకులు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మేర తేమ, తాలు,చెత్త లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక ద్రుష్టి సారించాలన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకొని మద్దతు ధర పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలు పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. అనంతరం కొత్తగూడ మండలంలోని సాయి రెడ్డీ పల్లి, గంగారం మండల ఆశ్రమ పాటశాల, కస్తూరిభా గాందీ బాలికా విద్యాలయాలను తనిఖీ చేసి భోధనా తరగాతులను, డైనింగ్ హాలును, కిచెన్ షెడ్, టాయిలెట్ లను పరిశీలించి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచాలని అన్నారు. విద్యార్థుల యొక్క నైపుణ్యతను అడిగి తెలుసుకున్నారు. గంగారం పి.హెచ్.సి ని తనిఖీ చేసి ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకొని ప్రజలకు నిత్యం అందు బాటులో ఉండాలని డాక్టర్ లకు, సిబ్బందికి ఆదేశించారు

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**మండల స్పెషల్ ఆఫీసర్ భీంమ్లా నాయక్**



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

చిన్న గూడూరు మండలంలో కస్తూరిబా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి భీమ్లా నాయక్, తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మరియూ విద్యను అందించాలని సూచించారు.అనంతరం పారిశుధ్యం పై అసహనం వ్యక్తం చేశారు. వారి వెంట మండల తహశీల్దార్ మహబూబ్ ఆలీ,ఆర్ ఐ వెంకన్న పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## జాతీయ షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థినీలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బీహార్ లోని బోధ్ గయాలో నవంబర్ 29 నుండి డిసెంబర్ 01 వరకు జరగనున్న 43వ సబ్ జూనియర్ బాలబాలికల జాతీయ షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు జిల్లాలోని లక్షెట్టిపేట్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకల బాలికల విద్యాలయానికి చెందిన విద్యార్థినీలు ఎంపికైనట్లు గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ కే రమా కళ్యాణి తెలిపారు. బుధవారం విద్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బీహార్ లోని బోధ్ గయాలో నిర్వహించనున్న 43వ సబ్ జూనియర్ బాలబాలికల జాతీయ షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు గురుకుల విద్యాలయానికి చెందిన 10వ తరగతి విద్యార్థినిలు డి అక్షయ, జే శైలజ లు ఎంపికైయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీలను పాఠశాల ప్రిన్సిపల్ కే రమా కళ్యాణి, వైస్ ప్రిన్సిపల్ కే మహేశ్వరరావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కే శ్రీలత, పిఈటి లు రమాదేవి, మమత, విద్యాలయం ఉ పాధ్యాయులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జిల్లాలోని నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో గుడుం బా స్థావరాలపై బుధవారం టాస్క్ ఫోర్స్, నీల్వాయి పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి, 5లీటర్ల గుడుంబాను సీజ్ చేసి, 22 డ్రమ్ముల్లో సుమారు 4 వేల లీటర్ల బెల్లం పానకాన్ని, గుడుంబా తయారీ చేసే ముడి సరుకు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, రామ గుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపీఎస్, ఐజి ఆదేశాల మేరకు నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని బుయ్యారం గ్రామ సమీప అడవుల్లో రహస్యంగా నిర్వహిస్తున్న గుడుంబా స్థావరాలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఇంటి పరిసరా లలో గుడుంబా తయారీ బట్టి నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి, ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. సమీప అడవిలో గుడుంబా తయారీ కోసం కలిపి ఉంచిన 22 డ్రమ్ముల్లో ఉన్న సుమారు 4 వేల లీటర్ల పానకాన్ని ధ్వంసం చేయడం జరిగిందన్నారు. మీ మేరకు బుయ్యారం గ్రామానికి చెందిన కొరకుప్పుల సత్యక్క, ఆడేలింగు భాయ్ లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సిఐ రాజ్ కుమార్, ఎస్ఐ లచ్చన్న, టాస్క్ ఫోర్స్ సిబ్బంది, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

విద్యార్థులు విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లక్షెట్టిపేట్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అసుదుల్లా షరీఫ్ తెలిపారు. జిల్లాలోని లక్షెట్టిపేట్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో విద్యార్థినీలకు బుధవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాల్యవి వాహాలు గురించి, బాలిక విద్య ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా బార్ కౌన్సిల్ న్యాయవాదులు లీగల్ లిటిరసీ, సివిల్ సప్లై రూల్స్ చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే రమా కళ్యాణి, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు గడిగొప్పుల కిరణ్ కుమార్, సీనియర్ అడ్వకేట్ ఈ రాజేశ్వరరావు, న్యాయవాదులు కార్పూరు సురేందర్ పద్మ, శ్రీధర్, బార్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రాజేష్, న్యాయవాదులు రెడ్డిమల్ల ప్రకాశం, శివశంకర్, రవికుమార్, గణేష్, గాండ్ల సత్యనారాయణ లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (28-11-2024)MADK_times of varha main (13-2).qxd 11/28/2024 6:39 AM Page 8



# రిటైర్డ్ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్ చెల్లించాలి

### రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణిలో పనిచేసి మెడికల్ అన్ఫిట్, రిటైర్డ్ కార్మికులకు 11 వేజ్ బోర్డ్ రివైజ్డ్ పెన్షన్ అమలు చేస్తూ, రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని విశ్రాంతి కార్మికులు సింగరేణి యాజమాన్యాన్ని, కార్మిక సంఘాల నాయకులను కోరారు. బుధవారం పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణిలో పనిచేసి 2021 జులై తర్వాత రిటైర్డ్ అయిన కార్మికులకు 11వ వేజ్ బోర్డ్ లో చెల్లించవలసిన పెన్షన్ వెంటనే అమలు చేయాలన్నారు. గోదావరిఖని సీఎంపీఎఫ్ కార్యాలయం పరిధిలో ఐదువేల మంది రిటైర్మెంట్ కార్మికులు ఉన్నారని, కొత్త పెన్షన్ లేక పాత పెన్షన్ ఇవ్వడం వలన చాలీచాలని పింఛన్ తో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబికా దర్బార్ బత్తి సంస్థలో 15 సంవత్సరాలు పని చేసిన రిటైర్మెంట్ అయిన కార్మికులకు 150 గజాల ఇల్లు స్థలాన్ని ఇస్తున్నారని, అదేవిధంగా సింగరేణిలో 36 సంవత్సరాలు కష్టపడ్డా రిటైర్డ్ కార్మికులకు రెండు గుంటల స్థలం లేదా సింగరేణిలోని ఖాళీ క్వార్టర్లు ఇవ్వాలని కోరారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యల గురించి యూనియన్ నాయకులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా యూనియన్ నాయకులు చొరవ తీసుకొని, రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో గెలిచిన యూనియన్ కార్యాలయల ముందు ధర్నాలు చేయుటకు వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు వాసాల శంకర్, శనిగారపు రాజేశం, బి అశోక్, ఈ రాజమౌళి, ఈర్ల సర్జన్, నెల్లి వీరయ్య, గసిగంటి మల్లయ్య, బచ్చలి భీమయ్య, ఎల్లయ్య లు పాల్గొన్నారు.

## ఇథనాల్ ఆగింది

మొదటి పేజీ తరువాయి)..

కార్యాలయానికి వెళ్లారు. కలెక్టర్‌తో జరిపిన చర్చలు ఫలించాయి. రెండు రోజులుగా జాతీయ రహదారిని దిగ్బంధిచి నిరసన తెలుపుతున్న విషయాన్ని సిఎంఓ ఆఫీస్‌కు నివేదిక అందించామని, ఇథనాల్ ఫ్యాక్టరీ తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు పుకార్లను నమ్మవద్దని, ఎవరైనా అసత్యాలను ప్రచారం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా ఎస్పి జానకి షర్మిల దిలావర్‌పూర్‌లో రాస్తారోకో నిర్వహిస్తున్న రైతుల వద్దకు వచ్చి కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను రైతులకు వివరిస్తూ ఎవరూ ఆందోళన చెందవద్దని, ఫ్యాక్టరీని తాత్కాలికంగా రద్దు చేసినట్లు తెలిపారు. ఈ ప్రకటనతో గ్రామస్థులు బాణసంచా పేలుస్తూ సంబురాలు జరుపుకున్నారు. ధర్నా, రాస్తారోకో సైతం తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు.

## అభివృద్ధి అజెండాతో ప్రజల వద్దకు వెళ్లండి

మొదటి పేజీ తరువాయి)..

### ప్రభుత్వ తప్పులపై అప్రమత్తంగా ఉండాలి..

రాష్ట్ర ప్రభుత్వం చేసే తప్పులపై అప్రమత్తంగా ఉండాలని, సర్కారు ప్రజా వ్యతిరేక నిర్ణయాలను గట్టిగా ప్రతిఘటించాలని నిర్దేశించారు. మరోవైపు అభివృద్ధి ఎజెండాతో ప్రజల వద్దకు వెళ్లాలని, కేంద్ర ప్రభుత్వం పదేళ్లలో తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రచారం చేయాలని చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన అన్ని పెండింగ్ పథకాలు, నిధులు మంజూరు చేసేలా చూడాలని, అదే సమయంలో వాటి గురించి తమకు ముందే తెలియజేసి ప్రజలకు వివరించే అవకాశం కల్పించాలని తెలంగాణ బీజేపీ ప్రజాప్రతినిధులు ప్రధాని మోదీకి చెప్పినట్లు సమాచారం. కాగా, తెలంగాణలో బీజేపీ వేగంగా విస్తరిస్తోందని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. "రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎసల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ తన స్వరాన్ని గట్టిగా వినిపిస్తూనే ఉంటుంది. కార్యకర్తలు మా అభివృద్ధి ఎజెండాను వివరిస్తూనే ఉంటారు" మోదీ తెలుగులో ట్వీట్ చేశారు. .ప్రధానితో భేటీ వివరాలను కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెల్లడిస్తూ.. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ పనిచేయాలని, ప్రభుత్వంతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషిచేయాలని మోదీ సూచించినట్లు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి పనుల గురించి ప్రధాని అడిగి తెలుసుకున్నారని చెప్పారు. డిసెంబరు చివరి నాటికల్లా.. పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తవుతాయని, ఆ తర్వాత పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందని అన్నారు.

## మతం మారితే రిజర్వేషన్లు వర్తించవు

మొదటి పేజీ తరువాయి)..

ఉన్న రిజర్వేషన్ విధానాల స్ఫూర్తికి విరుద్ధమైనవని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. హిందు తండ్రికి, క్రైస్తవ తల్లికి జన్మించిన సెల్వరాణి జననం అనంతరం కొద్ది కాలానికి క్రైస్తవురాలిగా బాప్టిజం స్వీకరించింది. కానీ ఆ తరువాత ఆమె హిందువునని చెప్పుకుని. 2015లో పుదుచ్చేరిలో అప్పర్ డివిజన్ క్లర్క్ (యుడిసి) ఉద్యోగం కోసం దరఖాస్తు చేసేందుకు ఎస్సి సర్టిఫికేట్ కోరింది. ఆమె తండ్రి షెడ్యూల్డ్ కులాల కింద వర్గీకరించిన వల్లువన్ కులానికి చెందగా, ఆయన క్రైస్తవానికి మారినట్లు డాక్యుమెంటరీ ఆధారాలు ధ్రువీకరించాయి. వాది క్రమం తప్పకుండా చర్చికి హాజరవుతుండడం దృష్ట్యా క్రైస్తవాన్ని అనుసరిస్తూనే ఉందని, ఆమె హిందువునని చెప్పుకోవడం చెల్లదని కోర్టు తీర్పు పేర్కొన్నది. క్రైస్తవానికి మారిన వ్యక్తులు తమ కులం గుర్తింపు కోల్పోతారని, ఎస్సి ప్రయోజనాలు పొందేందుకు తిరిగి మతం మారినట్లు, తమ అసలు కులం అంగీకరించినట్లు కచ్చితమైన సాక్షాధారాలు సమర్పించాలని బెంచ్ తెలిపింది. వాది తిరిగి హిందుత్వం స్వీకరించినట్లుగా గాని, వల్లువన్ కులం అంగీకరించినట్లుగా గాని చెప్పుకోదగిన సాక్షాధారాలు లేవని తీర్పు పేర్కొన్నది. ఆమె వాదనలకు బహిరంగ ప్రకటనలు, వేడుకలు లేవని, ఆమె ప్రకటనలను నిరూపించేందుకు విశ్వసనీయమైన పత్రాలు లేవని తీర్పు పేర్కొన్నది.'ఎవరైనా వేరే మతం సిద్ధాంతాలకు నిజంగా స్ఫూర్తి పొందినప్పుడే మతం మారతారు. నమ్మకం లేకుండా, రిజర్వేషన్ ప్రయోజనాలు పొందేందుకు మాత్రమే మతం మారడం అనుమతించదగినది కాదు' అని బెంచ్ స్పష్టం చేసింది. ఏమైనా క్రైస్తవానికి మారగానే సదరు వ్యక్తి తమ కులం కోల్పోతారని, దాని ద్వారా గుర్తింపు పొందజాలరని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయం వ్యక్తం చేసింది. 'తిరిగి మతం మారడం వివాదాస్పదం అయినందున వట్టి మాట కన్నా బలమైన ఆధారం ఉండాలి. ఏ వేడుక ద్వారా గాని, 'ఆర్య సమాజ్' ద్వారా గాని మతం మార్పు చోటు చేసుకోలేదు. ఆమె గాని, ఆమె కుటుంబం గాని హిందు మతానికి తిరిగి మారినట్లు చూపేందుకు రికార్డు ఏదీ లేదు, అందుకు భిన్నంగా వాది ఇప్పటికీ క్రైస్తవాన్ని ఆచరిస్తున్నట్లు వాస్తవ నిర్ధారణలో తేలింది' అని బెంచ్ తెలిపింది. వాదికి వ్యతిరేకంగా సాక్షాధారాలు ఉన్నాయని, అందువల్ల మతం మారిన తరువాత కులం మాయం అవుతుందని, తిరిగి మతం మారిన తరువాత కులం పునరుద్ధరణ అవుతుందని అంటూ ఆమె చేసిన వాదన 'చెల్లుబాటు కాదు' అని బెంచ్ స్పష్టం చేసింది.

## త్వరలో వికలాంగులకు రూ.6వేల పెన్షన్

మొదటి పేజీ తరువాయి)..

జీవన్ జీ దీప్తికి కోటి రూపాయలు నగదుతో పాటు 500 గజాల ఇంటి స్థలం, గ్రూప్ 2 ఉద్యోగం కేటాయించి నందుకు పారా స్పోర్ట్ గౌరవాధ్యక్షుడిగా, కార్పొరేషన్ చైర్మన్‌గా సమస్త వికలాంగుల తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకు, శాట్స్ చైర్మన్ శివ సేనా రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మహిళా కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వం ఎల్లపుడూ అండగా ఉంటుందని అన్నారు.

### భగత్ సింగ్ కలలుగన్న సోషలిజం కొరకు

# యువత, విద్యార్థి లోకం ఆలోచించాలి

### భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



భగత్ సింగ్ మేనల్లుడు నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాంధీనగర్, జగద్గిరిగుట్ట, మక్దుమ్ నగర్, భగత్ సింగ్ మార్గ్ లలో ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి షాపూర్ నగర్ విన్ పాలస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సుమారు 600 మంది విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భగత్ సింగ్ చిన్నతనంలోనే స్వంతంగా చదివి ఆలోచించే గుణం కలిగివుండెవారని అందుకే సమాజంలో జరిగిన అన్ని అన్యాయాలను ప్రశ్నిస్తూ వాటికి శాస్త్రీయమైన సమాధానాలు రాబట్టేవారని అందుకే తన జీవితంలో ఎవరు చెయ్యని సాహసాన్ని చేసి ఈ దేశ స్వాతంత్రం కోసం ఆశువులు బాసారని అన్నారు. తన చుట్టు ఉన్న సమాజాన్ని చూస్తూ అప్పటికే ఉన్న మత, కుల, లింగం లాంటివి మనుషులను విభజించటానికే ఉపయోగపడుతున్నాయని అలాంటి విభజన ఉండొద్దు అంటే ఈ దేశంలో అందరూ సమానులే అనేభావన తీసుకురావాలని ఆనాడే 17 సంవత్సరాల వయసులోనే నౌజవాన్ సభ ఏర్పాటు చేసి ప్రజలు ముఖ్యంగా యువత, మహిళలు కులం,మతం అనే అభిప్రాయాల నుండి దూరం ఉండాలని, శాస్త్రీయమైన విద్యను అభ్యసించాలని కోరాడన్నారు. ఈ దేశ సంపద కొంత మంది చేతిలో కేంద్రీకృతం కాకుండా అందరికి చెందాలని దాన్ని కేవలం సోషలిస్టు వ్యవస్థతోనే సాధించవచ్చు అని అన్నారు. భగత్ సింగ్ విప్లవకారుడిగా మారడానికి కారణం చదువని, చదివిన చదువును ఆచరణలో చూపాడు కాబట్టే భగత్ సింగ్ ఇంతమందికి నేటికీ స్ఫూర్తిగా, చైతన్యం అందిస్తునే ఉన్నారని కావున భగత్ సింగ్ గురించి మాట్లాడాలని అప్పుడే ప్రజాస్వామ్యం ను బతికించుకోగల్గుతామని అన్నారు. కావున యువత విద్యార్థులు భగత్ సింగ్ గురించి చదవాలని అన్నారు. భగత్ సింగ్ ఆనాడే మతం పేరుతో జరిగిన దోపిడీని, దౌర్జన్యాలనువ్యతిరేకించాడని,నేడు భగత్ సింగ్ బతికి ఉంటే మత రాజకీయాలను వ్యతిరేకించేవారని అన్నారు. ఈ సందర్భంగా గాంధీనగర్ లో ఠాగూర్ పాఠశాల విద్యార్థులు ఘనస్వాగతం పలకగా, జగద్గిరిగుట్ట, భగత్ సింగ్ మార్గ్లో సిపిఐ నాయకులు, విన్ పాలస్ ఫంక్షన్ హాల్లో నేతాజీ విద్యార్థులు స్వాగతం పలికారు. సంఘమిత్ర ,పటేల్, ఫ్రీడమ్, నాగార్జున, సాధన, బాపూజీ పాఠశాల ల విద్యార్థులు దేశభక్తి గేయాల పై డాన్స్ చెయ్యగా, పోటీలో గెలిచిన వారికి బహుమతులు అందచేశారు. ప్రజానాట్యమండలి అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఉప్పలయ్య, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, భాస్కర్ బృందం, వెంకటాచారి బృందం దేశభక్తి పాటలు పాడి విద్యార్థుల్లో ఉత్తేజం నింపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ కార్యదర్శి నేతృత్వం వహించగా జిల్లా కార్యవర్గ సభ్యుడు కిషన్,జనవిజ్ఞాన వేదిక నాయకులు వరప్రసాద్, రాష్ట్ర నాయకులు ఏసురత్నం, మహిళా సమాఖ్య నాయకురాలు హైమావతి, మండల కార్యదర్శులు శ్రీనివాస్, కృష్ణ, సత్యప్రచారక్ మోహన్ బైరాగి,డాక్టర్ రోష్ని, డాక్టర్ సోము మర్ల, డాక్టర్ జతిన్,రచయిత దీవికుమార్, సహాయ కార్యదర్శి దుర్గయ్య, కార్యవర్గ సభ్యులు సధనంద్, రాములు, సీ. వెంకటేష్, సహదేవ్ రెడ్డి, కే.వెంకటేష్, నర్సింహా రెడ్డి, రాంరెడ్డి, బాలరాజ్, రమేష్, దావీద్, వాసు, సామెల్,రవి, నాగప్ప, సాయిలు, ఇమామ్ బాలాజీ, కనకయ్యలు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్, వెంకటేష్ లు నాయకత్వం వహించి వందన సమర్పణ చేశారు

# ఉద్యమ స్ఫూర్తిని రగిలించేలా దీక్షా దివాస్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మరల రగిల్చే విధంగా, రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ సమాజాన్ని ఏకం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ దీక్షా దివాస్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ తెలిపారు. బుధవారం పట్టణంలోని టిబిజికెఎస్ యూనియన్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్వరాష్ట్ర కలను సాకారానికి పునాది వేసిన నవంబర్ 29 ని తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినంగా నిర్వహించూ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరగని సంతకం చేసిన ముద్ర వేసిన మహా నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన నవంబర్ 29, 2009 న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొకసారి యాది చేసుకుంటూ,బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో నిర్వహించు దీక్ష దివాస్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ అనంతరం రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మాయమాటలు చెప్పి, మోసం చేసి, ఓట్లు దండుకొని, రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. దీక్షా దివాస్ విజయవంతానికి నిర్వహించావలసిన విధి విధానాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు బడికెల సంపత్, కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఓ రాజశేఖర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి సూరిబాబు, తిరుపతిరెడ్డి, బోరిగం వెంకటేష్, ఎండి అబ్బాస్, బర్ల సదానందం, మేడిపల్లి మల్లేష్, పల్లె నర్సింగ్, భూపెల్లి కనకయ్య, కొండల్ రావు, చేకొండ శంకర్, శివ నాయక్, పుష్పాల ఓదెలు, మొగురం శ్రీనివాస్, సాగర్ బాబు, పోషం, యువజన నాయకులు బట్టు రాజ్ కుమార్, రామ్ సురేష్, అందె శ్రీకాంత్, బేతి మల్లేష్, చక్రపాణి, కుమార్, తిరుపతి, రమేష్, తొగరి వెంకన్న, మొగురం రాకేష్, లింగమూర్తి, పట్టణ సోషల్ మీడియా ఇంచార్జ్ సీపెల్లి సాగర్ లు పాల్గొన్నారు.

## సుదీర్ఘ విరామం అనంతరం నేడు జరగనున్న స్ట్రక్చరల్ సమావేశం

### నేటి సమావేశంపై గంపెడాశతో కార్మికులు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఐదు సంవత్సరాల సుదీర్ఘ విరామం అనంతరం సింగరేణి యాజమాన్యంతో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి స్ట్రక్చరల్ సమావేశం బుధవారం జరగనుంది. ఐదు సంవత్సరాల తర్వాత సమావేశం నిర్వహణ నిర్వహిస్తుండటంతో కార్మికుల సమస్యలు ఏవేవి చర్చలోకి వచ్చి, పరిష్కారం అవుతాయని గంపడాశతో సింగరేణి వ్యాప్తంగా కార్మిక వర్గం ఎదురుచూస్తోంది. రాజకీయ జోక్యంతో టిబిజికెఎస్ ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తుండగా ఎన్నికలు నిర్వహించాలని ఏఐటియుసి పట్టు పట్టి, కోర్టుకు వెళ్లి ఎన్నికలు జరిగేలా చేసింది. దీంతో గత డిసెంబర్ లో జరిగిన సింగరేణి ఎన్నికల్లో సింగరేణి వ్యాప్తంగా గుర్తింపు కార్మిక సంఘంగా ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘంగా ఐఎన్టియుసి గెలుపొందింది. ఎన్నికల నిర్వహించి 11 నెలలు జరిగినప్పటికీ గత సెప్టెంబర్ 09,2024 లో మాత్రమే గెలిచిన సంఘాలకు గుర్తింపు పత్రం అందజేయడం జరిగింది. గుర్తింపు కార్మిక సంఘంతో సింగరేణి యాజమాన్యం కార్పొరేట్ స్థాయి స్ట్రక్చర్ సమావేశం నిర్వహిస్తుంది. కాగా ఏఐటియుసి సుమారు గత పది, పన్నెండు సంవత్సరాల తర్వాత గుర్తింపు కార్మిక సంఘం హోదాలో యాజమాన్యంతో చర్చల్లో పాల్గొననుంది. పోరాట యూనియన్ గా పేరు ఉన్న ఏఐటియుసి సుధీర్ఘ విరామం అనంతరం యాజమాన్యంతో జరుగుతున్న స్ట్రక్చర్ సమావేశంలో ఏ మేరకు యజమాన్యంపై ఒత్తిడి చేసి, డిమాండ్లు సాధించుకొని వస్తుందోనని కార్మిక వర్గం ఎదురుచూస్తోంది. ఎన్నికల ప్రచారంలో ఏఐటియుసి కార్మిక వర్గానికి సుమారు 42 డిమాండ్లతో కూడిన ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేయగా, నేటి సమావేశంలో ఏఏ డిమాండ్లను చర్చలోకి తీసుకువచ్చి, ఆమోదింపజేస్తుందని సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. జరుగుతున్న సమావేశాలపై కార్మికుల అంచనాలు భారీగా ఉన్నాయని చెప్పవచ్చును. ముఖ్యంగా కోలిండియాలో పెర్క్స్ పై ఐటీ రియంబర్స్మెంట్ ఒప్పందంలో ఏఐటియుసి భాగస్వామ్యం ఉన్నదని, నేటి సమావేశంలో సింగరేణిలో సైతం ఆ ఒప్పందాన్ని అమలు చేసి, కార్మికుల్లో తన పట్టును ఏఐటియుసి నిలుపుకుంటుదా అనే చర్చ సింగరేణి వ్యాప్తంగా వినబడుతుంది. ఏఐటీయూసీ సింగరేణి కార్మికులకు ఇచ్చిన డిమాండ్లో ముఖ్యంగా కార్మికులకు ఐటి మాఫీ, సొంతింటి కల, మారు పేర్లు, 20 లక్షల వడ్డీలేని రుణం, ఎన్ మైనస్ వన్ ప్లేడేలు, మహిళలకు నెలసరి లీవులు, సూపర్ స్పెషాలిటీ వైద్యం, క్యాడర్ స్కీముల సవరణ, వంటి సుమారు 42 డిమాండ్లను ఏఐటియుసి తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచారు. సింగరేణి కార్మికులు ప్రస్తుతం ఐటీ కోతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పెర్క్స్ పై ఐటి రియంబర్స్మెంట్ ఒప్పందాన్ని అమలు చేయగలిగితే ఏఐటీయూసీ కార్మిక వర్గం తోపాటు విపక్ష కార్మిక సంఘాల మన్ననలు పొందుతానంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. తీవ్ర కార్మికుల ఎదురుచూపులు తీవ్ర ఉత్కంఠ నేపథ్యంలో సుదీర్ఘ కాలం అనంతరం నిర్వహిస్తున్న కార్పొరేట్ స్థాయి చర్చల సమావేశంలో ఏ మేరకు కార్మికులకు లబ్ధి చేకూరేలా ఒప్పందాలు జరుగుతాయో, నేటి సమావేశంలో తేట తెల్లం కానుంది.

## బస్సు డిపో కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధం

### బస్ డిపో సాధన సమితి ఆధ్వర్యంలో సంకల్ప దీక్ష



టైమ్స్ ఆఫ్ వార్త – తిరుమలగిరి




బస్ డిపో నిర్మాణం చేపట్టకపోతే పెద్ద ఎత్తున నిరసనలు వెళ్ళు వేత్తడంతోపాటు ఎంతటి త్యాగానికైనా సిద్ధమని బస్సు డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన ప్రజా సంకల్ప దీక్షలో పలువురు పాల్గొని మాట్లాడారు. తిరుమలగిరిలో బస్సు డిపో కోసం గత 20 సంవత్సరాల క్రితమే ఎన్నో ఉద్యమాలు చేసి లాఠీచార్జి తో పాటు కేసుల పాలైన తిరుమలగిరి ప్రజలు మేధావులు బస్సు డిపో కోసం అవసరమనుకుంటే ఎంతటి త్యాగంతో పాటు నిరంతరం దీక్ష కొనసాగిస్తామని అన్నారు. తిరుమలగిరి లో బస్సు డిపో పై పాలకవర్గాలు రాజకీయం చేస్తూ తిరుమలగిరి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం బస్సు డిపో రాజకీయ చక్రబంధంలో బంధించబడి ఉందని అన్నారు. తిరుమలగిరి కి నాలుగు జిల్లాల కూడలితోపాటు ప్రధాన పట్టణాలకు జాతీయ రహదారిగా ఉండి వ్యాపార వాణిజ్య పరంగా విద్యాపరంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న తిరుమలగిరి పై రాజకీయ పార్టీల నాయకులు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. గతంలో కానీ ప్రస్తుతం కానీ తిరుమలగిరి ఓట్లతోనే విజయం సాధించిన వారు తిరుమలగిరి ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వెన్నుపోటు పొడుస్తూ తమ సొంత ప్రాంతాలకు బస్సు డిపోను తరలించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ప్రముఖ రాజకీయ పార్టీల నాయకులు అందరూఏకమై పోరాటం చేయాలన్నారు. తిరుమలగిరిలో బస్సు డిపో ఏర్పాటు చేస్తేనే ఆర్టీసీ తో పాటు ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని అలాగే దూరప్రాంతాలకు వెళ్లే ప్రజలకు అనువుగా ఉంటుందని వారు అన్నారు. తిరుమలగిరి పరిసర ప్రాంత గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేపట్టాల్సిందే బస్ డిపో కల కలగానే మిగిలిపోతుంది యేండ్ల కొద్ది వేచి చూడాల్సి వస్తుంది. ఇప్పటికైనా కల నెరవేరుతుంద అంటే నెరవేరడం లేకపాయే కానీ మా కలను నెరవేరే అంతవరకు పోరాడుతూనే ఉంటాంనిర్మాణం అనే గమ్యాన్ని చేరుకునే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహుజన యుద్ధనౌక డా.. ఏపూరి సోమన్న విచ్చేసి బస్ డిపో సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సంకల్ప దీక్షకు పూర్తి సంఘీభావం తెలిపి ప్రవీణ్ కందుకూరికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రవీణ్, కందుకూరి సోమయ్య, కొత్తగట్టు మల్లయ్య, కడెం లింగయ్య, చిర్రబోయిన హనుమంతు, మేడబోయిన యాదగిరి, కందుకూరి రమేష్, కారు పోతుల నరేష్ ,గిలకత్తుల రమేష్, కొండ సోమయ్య, పాషా, గాఫ్ఫార్, వేల్పుల లింగయ్య, చిలకల రమేష్, దాసరి ప్రకాష్, సంఘపాక రవి, బుషిపాక ఉదయ్ , పోతరాజు మల్లేష్, పోతరాజు కృష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ మాస్ లైన్ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య,కందుకూరి కొండయ్య,పి.డి.యస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలబోయిన కిరణ్, ఉపేందర్, రాజు, సాయి, ప్రశాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066